

రుణాల లక్ష్యం చేరాలి..

ఉపాధికి చేయుతనివ్వాలి

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని ఏర్పాటు కావాలి

డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని, ఉపాధి రంగానికి చేయుతను ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ఆర్ సీ)బ్యాంకర్ల సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించారు. పీఎంఈజీపీ,పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి, శ్రీ నిధి, అమలు, పురోగతి, వివిధ రంగాల అసంఘటిత కార్మికులకు బీమాపై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేశారు.



2లో

ప్రజలకు వేగవంతమైన,

పారదర్శక సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకు న్నారు.



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 3, జులై 2026 16 పేజీలు

ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్ సత్యప్రసాద్



16లో

ఆకలికి అండగా ‘మీల్స్ ఆన్ వీల్స్’

లయన్స్ క్లబ్ వినూత్న సేవా కార్యక్రమం



- పేదలు, వృద్ధులు, నిరాశ్రయులకు పోష్టికాహారం
- ఆసుపత్రుల వద్ద రోగులు, సహాయకులకు ఉచిత భోజనం
- ఆకలి నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా ముందడుగు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమాజంలో ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు అండగా నిలిచేందుకు లయన్స్ క్లబ్ చేపట్టిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తోంది. ఆకలి నిర్మూలనను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఈ సేవను ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. మొబైల్ ఫుడ్ వ్యాన్ ద్వారా అవసరమైన వారికి నేరుగా పౌష్టికాహారాన్ని అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. పేదలు, నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా లేదా నామమాత్రపు ధరకు పోషకాహారం అందిస్తూ వారి ఆకలి తీర్చే బాధ్యతను లయన్స్ క్లబ్ తీసుకుంటోంది. రోజువారీ ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న వారికి ఈ కార్యక్రమం భరోసాగా మారుతోంది.

ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అన్ని సేవలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని, సేవల అందింపులో ఎలాంటి జాప్యం, అక్రమాలకు తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు అధిక సమయం వేచి ఉండకుండా వారి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం తాజాగా సవరించిన మార్కెట్ విలువల ప్రకారం, ప్రతి రిజిస్ట్రేషన్‌ను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సేవలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని, కార్యాలయాల్లో ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆకలికి అండగా మీల్స్ ఆన్ వీల్స్

లయన్స్ క్లబ్ వినూత్న సేవా కార్యక్రమం

పేదలు, వృద్ధులు, నిరాశ్రయులకు పౌష్టికాహారం

ఆసుపత్రుల వద్ద రోగులు, సహాయకులకు ఉచిత భోజనం

ఆకలి నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా ముందడుగు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమాజంలో ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు అండగా నిలిచేందుకు లయన్స్ క్లబ్ చేపట్టిన 'మీల్స్ ఆన్ వీల్స్' కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తోంది. ఆకలి నిర్మూలనను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఈ సేవను ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. మొబైల్ ఫుడ్ వ్యాన్ ద్వారా అవసరమైన వారికి నేరుగా పౌష్టికాహారాన్ని అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. పేదలు, నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా లేదా నామమాత్రపు ధరకు పోషకాహారం అందిస్తూ వారి ఆకలి తీర్చే బాధ్యతను లయన్స్ క్లబ్ తీసుకుంటోంది. రోజువారీ ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్న వారికి ఈ కార్యక్రమం భరోసాగా మారుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులు, వారి సహాయకులు ఆకలితో ఉండకుండా ఉచిత మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లోనే మొబైల్ ఫుడ్ సేవల ద్వారా వేలాది మందికి అన్నదానం చేయడం ఈ కార్యక్రమంలో ముఖ్యాంశం. అలాగే, వయోభారం కారణంగా ఇళ్ల నుంచి బయటకు రాలేని వృద్ధులకు వారి ఇంటి వద్దకే పౌష్టికాహారం చేరవేస్తున్నారు. సేవే పరమోద్దేశంగా సాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఆకలి నిర్మూలనతో పాటు మానవత్వాన్ని చాటుతూ సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న ఈ కార్యక్రమం మరెన్నో స్వచ్ఛంద సంస్థలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.



గంగమ్మ తల్లి శిఖర ప్రతిష్ఠకు సర్వం సిద్ధం

జూలై 4న అన్నదాన కార్యక్రమం..

భక్తులకు ఘన ఏర్పాట్లు డోర్నకల్ పట్టణంలో ఆధ్యాత్మిక శోభ..

గ్రామస్తుల సహకారంతో ఏర్పాట్లు పూర్తి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి : డోర్నకల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లి, శ్రీ పోతురాజు శిఖర ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభమైన కార్యక్రమాలు జూలై 4వ తేదీన శిఖర ప్రతిష్ఠతో పాటు మహా అన్నదాన కార్యక్రమంతో వైభవంగా ముగియనున్నాయి. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఉదయం నిర్ణీత ముహూర్తంలో వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ సభ్యుల వివరాల ప్రకారం, జూలై 2న గురువారం విఘ్నేశ్వర పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జూలై 3న శుక్రవారం వివిధ దేవతారాధనలు, ప్రత్యేక పూజలు, జలాధివాసం, ధాన్యాధివాసం తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం జూలై 4న శనివారం మధ్యాహ్నం 12 గంటలకు అత్యంత వైభవంగా శిఖర ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. శిఖర ప్రతిష్ఠ అనంతరం వేలాది మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, క్యూలైన్లు, పార్కింగ్, ప్రసాద పంపిణీ తదితర ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది. ఈ సందర్భంగా గంగమ్మతల్లి, పోతురాజు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గ్రామ పెద్దలు, దాతలు, యువకులు, మహిళలు స్వచ్ఛందంగా సేవలందిస్తూ మహోత్సవ ఏర్పాట్లలో భాగస్వాములు అవుతున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగనున్న ఈ శిఖర ప్రతిష్ఠ మహోత్సవం డోర్నకల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని స్థానికులు పేర్కొంటున్నారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.







రుణాల లక్ష్యం చేరాలి..

ఉపాధికి చేయుతనివ్వాలి

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని ఏర్పాటు కావాలి

డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని, ఉపాధి రంగానికి చేయుతను ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ఆర్ సీ)బ్యాంకర్ల సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించారు. పీఎంఈజీపీ,పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి, శ్రీ నిధి, అమలు, పురోగతి, వివిధ రంగాల అసంఘటిత కార్మికులకు బీమాపై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి రుణాలు 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. ఆర్ సేథీ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ, డ్రైవింగ్, మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి అయిన వారు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని ఆదేశించారు. 2026 27 వ్యవసాయ, అనుబంధ రంగాల రుణ లక్ష్యం రూ. 3262 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. 618 కోట్లు, విద్యా, గృహ, ఇతర రంగాలకు కలిపి రూ.148 కోట్లు ఆయా రంగాలకు కలిపి మొత్తం రూ.4029 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ సేవలు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావాలని సూచించారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ సేవలు విస్తృతంగా అందించాలని ఆదేశించారు. పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై భీమా అందించాలి పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై భీమా అందించాలని సూచించారు. బ్యాంక్ లలో అందించే సేవలపై వినియోగదారులకు కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. 1930 / 1945 టోల్ ఫ్రీ నంబర్ పై వివరించాలని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలిజిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఉందని, మరో రెండు యూనిట్లు ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పిలుపు నిచ్చారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, మత్స్య శాఖ ఇతర శాఖలు నాబార్డ్ వద్ద అందుబాటులో ఉన్న ఉపాధి, శిక్షణ సంబంధిత పథకాలు సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం గోరేఖర్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్, లీడ్ బ్యాంక్ రీజినల్ హెడ్ నటరాజ్, ఎస్ బీ ఐ ఆర్ ఎం పద్మజ, టీ జీ బీ ఆర్ ఎం రాజా నరేంద్ర, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ అయిన సదానందానికి న్యాయం జరిగేనా?

కేయూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నత్త నడకన దర్యాప్తు..

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో. జూలై 2. (ప్రభాత వార్త) ఒక ప్రవేటు అకాడమీ లో వాట కోసం కిడ్నాప్ చేసి ,సుపారీ ఇచ్చి చంపే ప్రయత్నం చేసిన సంఘటన నగరం లో చర్చ జరుగుతోంది.కిడ్నాప్ కేసులో బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందా ? లేదా ? అనేది ఇప్పుడు వరంగల్ జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. గతంలో నేరచరిత్ర కలిగిన వ్యక్తి ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉండటం, ఆయన ఇదే పరిధిలోని ఉన్నతాధికారి సోదరుడు కావటం ఇప్పుడు ఈ కేసుకు ప్రాధాన్యత పెరగింది. గతంలో లేబర్ ఆఫీసర్ హత్యకేసులో నిందితుడిగా ఉన్న పింగిళి ప్రదీప్ రెడ్డి, ఇప్పుడు కిడ్నాప్ కేసులో ప్రధాన పాత్ర పోషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ప్రదీప్ రెడ్డి సోదరుడు కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి కావటం, కేయూ పీఎస్ లో కేసు నమోదు కావటం ఆ పీఎస్ కాజీపేట సబ్ డివిజన్ పరిధిలో కావటం ప్రాధాన్యం సంతరించుకుంది. సదానందం ను కిడ్నాప్ చేసి అతనితో భార్యకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురి చేశారు. భార్య నిరాకరణ చేయడం తో సదానందం కు గడువు ఇచ్చారు. దీంతో భయభ్రాంతులకు గురైన సదానంద కేయూ పోలీస్ స్టేషన్ ఆశ్రయించాడు. అక్కడే మలకా మొదలైంది. నిందితులు పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్నత స్థానంలో ఉండడం కొంత అనుమానానికి దారి తీస్తున్నట్లు సమాచారం.

ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

శనివారంపేటలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన

అదనపు కలెక్టర్ బిఎస్ లత

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఓటరు జాబితా సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శనివారంపేట గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని ఆమె గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌ల వద్ద షెడ్యూళ్ల పంపిణీ, ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా



అవగాహన కల్పించాలని, అవసరమైన పత్రాల సమర్పణలో వారికి సహకరించాలని, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. తనిఖీలో ఆర్‌డీఓ మధుసూదన్, తహసీల్దార్ డి. నరేష్, ఎంపీడీఓ స్వరూప, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

బంగారం దోచుకొని,బావిలో తోసేసి పారిపోయిన దుండగుడు

తిమ్మా పూర్,ప్రభాత వార్త :





కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోఓ మహిళ కు పని ఇప్పిస్తా నని చెప్పి నమ్మించి తీసు కుని వచ్చి ఆమె ఒంటి పై ఉన్న బంగారం దోచుకొని, ఆమెను బావిలో తోసేసి పారిపోయిన గుర్తు తెలి యని దుండగుడు. పోలీసుల కథనం మేరకు.. కరీంనగర్ కిసాన్ నగర్ కు చెందిన గంగాధర లక్షి మ్మ అనే మహిళ కూలి పని చేసుకుం టూ జీవనం కొనసాగిస్తుం డగా, బుధవారం ఓ వ్యక్తి పని ఇప్పిస్తానని చెప్పి తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ శివా రులోని ఓ వ్యవసాయ బావి వద్దకు తీసుకెళ్లి ఆమె ఒంటి పై ఉన్న బంగారు ఆభర ణాలు తీసుకొని ఆమెను బావిలోకి తోసేసి అక్కడి నుంచి పారిపోయిన గుర్తు తెలియని దుండగుడు.కాగా ఆమెకు ఈత రావడంతో రాత్రి బావిలోనే ఉండి తన ప్రాణాలు కాపాడుకోవడానికి పోరాడింది. కాగా గురువా రం ఉదయం ఆ బావి యజమాని వచ్చి చూడగా బావిలో మహిళ ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమా చారం అందించగా, వెంటనే సంఘటనా స్థలికి చేరుకొని, స్థానికుల సహాయంతో ఆమెను మంచం,తాళ్ల సాయంతో బయటకు తీసి చికిత్స నిమితం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

గుండేడు శివారులో అదుపుతప్పిన బైక్

ఘటనా స్థలంలోనే యువకుడు మృతి

కమలాపూర్: ప్రభాత వార్త



పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లి తిరిగొస్తున్న ఓ యువకుడి ప్రయా ణం విషాదాంతమైంది. గురువారం మధ్యాహ్నం గుండేడు గ్రామ శివారులో జరిగిన స్వీయ రోడ్డు ప్రమాదంలో యువ ఎలక్ట్రీషియన్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు దాసి వెంకటేష్ (27), తండ్రి దాసి సాంబయ్య. ఇతను పద్మశాలి సామాజిక వర్గానికి చెందినవాడు. వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న వెంకటేష్ గురువారం ఉదయం తన తండ్రితో కలిసి బిజిగిరి షరీఫ్ దర్గా దర్శనానికి వెళ్లాడు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో తండ్రిని మార్గమధ్యలో ఇంటి వద్ద దింపి, తాను ఒంటరిగా ద్విచక్ర వాహనంపై గుండేడు గ్రామానికి బయలుదేరాడు.మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో గుండేడు శివారుకు చేరుకోగానే అతని వాహనం అదుపుతప్పింది. వేగంగా వెళ్తున్న బైక్ ఒక్కసారిగా పల్టీలు కొట్టడంతో వెంకటేష్‌కు తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో అతను సంఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచాడు.సమాచారం అందుకున్న కమలాపూర్ ఎస్‌హెచ్‌ఓ, ఎస్ఐ మధు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.యువకుడు అకాల మరణంతో గుండేడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కమలాపూర్‌లో ఇసుక మాఫియా బీభత్సం...

ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

కమలాపూర్: ప్రభాత వార్త.



కమలాపూర్ మండలం వంగపల్లి శివారులో ఇసుక ట్రాక్టర్ బీభత్సం సృష్టించింది. తెల్లవారుజామున ఓవర్ స్పీడ్‌తో ఓవర్‌టేక్ చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇల్లంతకుంట మండలం మల్యాలకు చెందిన ఆటో డ్రైవర్ ఉడుత ఓదెలు అలియాస్ నితిన్ (24)కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయింది.మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని, ట్రాక్టర్లు నిబంధనలు లేకుండా అతివేగంతో తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఇప్పటివరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాలేదని, ఫిర్యాదు చేసేందుకు వెళితే అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక మాఫియాకు పోలీసుల అండదండలు ఉన్నాయని ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ దందాను అరికట్టాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

న్యాయవాది రెడ్డి నర్సింగంపై నమోదైన చెక్ బౌన్స్ కేసులో శిక్షను ఖరారు చేసిన కోర్టు

దిగువ కోర్టు విధించిన ఏడాది సాధారణ జైలు శిక్షను యథాతథంగా ధృవీకరించిన న్యాయస్థానం

ఫిర్యాదుదారునికి 15 లక్షల పరిహారం చెల్లించాలని పెద్దపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

న్యాయవాది రెడ్డి నర్సింగంపై నమోదైన చెక్ బౌన్స్ కేసులో శిక్షను పెద్దపల్లి జిల్లా కోర్టు ఖరారు చేసింది. పెద్దపల్లి బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది రెడ్డి నర్సింగంపై నమోదైన చెక్ బౌన్స్ కేసులో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సుల్తానాబాద్ కోర్టు గతంలో ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధించడంతో పాటు, ఫిర్యాదుదారునికి రూ 15 లక్షలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించగా సదరు తీర్పును సవాలు చేస్తూ నిందితుడు పెద్దపల్లి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో క్రిమినల్ అప్పీల్ దాఖలు చేశారు. దీంతో ఇరు పక్షాల వాదనలు, కేసులోని ఆధారాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించిన న్యాయస్థానం, దిగువ కోర్టు ఇచ్చిన తీర్పులో ఎలాంటి చట్టపరమైన లోపం లేదని నిర్ధారించి క్రిమినల్ అప్పీల్‌ను కొట్టివేస్తూ, దిగువ కోర్టు విధించిన ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ 15 లక్షలు పరిహారం చెల్లించాలనే ఆదేశాలను యథాతథంగా ధృవీకరించింది. ఇదిలా ఉండగా ఈ కేసులో శిక్ష ఖరారైన వ్యక్తి స్వయంగా న్యాయవాదే కావడం గమనార్హం.

నేరాలు-దారుణాలు



మంథని గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతదేహం వెలికితీత

మంథని రూరల్ ప్రభాతవార్త:మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీకి చెందిన కొమురయ్య గోదావరి నదిలో స్నానం చేస్తూ గల్లంతైన ఘటన విషాదాంతమైంది. దాదాపు 20 గంటలపాటు సాగిన గాలింపు అనంతరం గజ ఈతగాళ్లు ఆయన మృతదేహాన్ని వెలికితీశారు.వివరాల్లోకి వెళ్తే,



బుధవారం కొమురయ్య గోదావరిలో స్నానం చేసేందుకు నీటిలోకి దిగగా, నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు తొలుత అగ్నిమాపక శాఖ సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో బెస్తపల్లి గ్రామానికి చెందిన గజ ఈతగాళ్ల బృందాన్ని అప్రమత్తం చేశారు.మంథని పోలీస్ స్టేషన్ ఎస్సై సమాచారంతో స్పందించిన బెస్తపల్లి సర్పంచ్ అరిపల్లి శ్రీనివాస్ గంగపుత్ర ఆధ్వర్యంలోని గజ ఈతగాళ్ల బృందం వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గోదావరిలో తీవ్రంగా గాలింపు చేపట్టింది. దాదాపు 20 గంటలపాటు నిరంతర శ్రమ అనంతరం కొమురయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు.ఈ గాలింపు కార్యక్రమంలో అరిపల్లి శ్రీనివాస్ , బోరె పోచమల్లయ్య , మెడి పోచయ్య, ఉట్నూరి లింగయ్య, మెడి నర్సయ్య , కునారపు వెంకటేష్ , తోకల రాజయ్య , మండి సతీష్, బోరె లక్ష్మ ణ్ , ధర్మాజీ లింగయ్య, గుమ్ముల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో గేదె మృతి

ముత్తారం, ప్రభాతవార్త:ముత్తారం మండలంలో జీల్లెల్లపల్లికి చెందిన రైతు చొప్పరి నారాయణకు సంబం ధించిన గేదె గురువారం కరెంట్ షాక్‌తో మృతి చెందింది. గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమి వద్ద మేతకు వెళ్లిన గేదె అక్కడున్న విద్యుత్ స్తంబం వద్ద గల తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె మృతితో రూ.70వేల నష్టం జరిగిందని నారాయణ ఆవేదనతో వాపోయాడు. విద్యుత్ అధికారులు విచారణ జరిపి, ప్రభుత్వ పరంగా పరిహారం అందేలా చూడాలని నారాయణ కోరాడు.



పోక్సో కేసులో నిందితుని అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



మైనర్ బాలికపై అత్యాచారం కు పాల్పడిన నిందితున్ని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. రెండేళ్లుగా మైనర్ బాలికను పాఠశాలకు కళాశాలకు తన ఆటోలో తీసుకెళ్తూ పరిచయం పెంచుకున్న నిందితుడు బాలికను న మ్మించి పలుమార్లు లైంగిక వేధిం పులకు పాల్పడ్డాడు. నిందితుని నిజస్వరూపం తెలుసుకున్న బాలిక అతని దూరం పెట్టడంతో గత నెల 29న బలవంతంగా తీసుకెళ్లి నిర్మానుష ప్రదేశంలో అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన రూరల్ పోలీసులు నిందితుడు మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి కు చెందిన మురళీకృష్ణ గా గుర్తించి గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు బొమ్మకల్ శివారులోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతను వద్దనుండి సెల్ ఫోన్ , మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

ధర్మపురిలో చోరీ.. నగలు,నగదు అపహరణ

ధర్మపురి,ప్రభాతవార్త

ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపన గల ఓ ఇంటిలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడి నగలు, నగదును ఎత్తుకెళ్లారు.బాధితులు తెలిపిన ప్రకారం వివరాలు ఉన్నాయి. ధర్మపురి కి చెందిన రాపర్తి నారాయణ ఉపాధి కోసం గల్ఫ్ కు వెళ్లాడు. భార్య లత తన కుమార్తెలతో కలిసి ధర్మపురి లోని తమ నివాసంలో ఉంటున్నారు. కాగా గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న పోర్షన్ కు తాళం వేసి ఫస్ట్ ఫ్లోర్ లో నిద్రించారు. గ్రౌండ్ ఫ్లోర్ కు తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించిన గుర్తు తెలియని దుండగలు తాలాన్ని పగలగొట్టి,లోనికి ప్రవేశించారు. గదిలో ఉన్న బీరువాని పగలగొట్టి అందులోనుండి 2 తులాల బంగారు గొలుసు తో పాటు, 10 తులాల వెండి,రూ.10 వేలు నగదును ఎత్తుకెళ్లారు. స్థానిక ఎస్సై మహేష్ సంఘటన స్థలాన్ని చేరుకొని బాధితుల నుండి వివరాలు సేకరించారు. ఇదిలా ఉండగా చోరీకి పాల్పడిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.



ఘనంగా మాడెలయ్యకు బోనాలు

మన్నెగూడెంలో సాకలి కులస్తుల ఆధ్వర్యంలో వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రతీ ఏడాది నిర్వహించే సంప్రదాయం ప్రకారం ఈ ఏడాది కూడా సాకలి కులస్తుల ఆధ్వర్యంలో గ్రామ ఆరాధ్య దైవమైన మాడెలయ్య స్వామికి భక్తిశ్రద్ధలతో బోనాల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ డప్పు చప్పుళ్లు, భక్తి గీతాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాకలి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.బోనాల ఉత్సవాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మాడెలయ్య స్వామి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురా రోగ్యాలు, సమృద్ధిగా వర్షాలు కురవాలని భక్తులు ప్రార్థనలు చేశారు.

దమ్మన్నపేటకు భద్రతా కవచం

II సీసీ కెమెరాల ప్రారంభందాతల సహకారం

- పాలకవర్గం సంకల్పం

మేడిపల్లి, ప్రభాతవార్త :



గ్రామ భద్రతే లక్ష్యంగా దమ్మన్నపేట గ్రామంలో దాతల ఆర్థిక సహకారం, గ్రామ పాలకవర్గం సమిష్టి కృషితో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల వ్యవస్థను గురువారం ఘనంగా ప్రారంభించారు. దమ్మన్నపేట గ్రామ పాలకవర్గం, ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోకి వచ్చే, వెళ్లే ప్రతి ప్రధాన మార్గాన్ని కవర్ చేసే విధంగా కెమెరాలను ఏర్పాటు చేయడంతో దమ్మన్నపేట ఇకపై మరింత భద్రతతో కూడిన గ్రామంగా మారనుంది. ఉమ్మడి మేడిపల్లి మండలంలోనే అత్యంత ప్రణాళికాబద్ధంగా 11 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన గ్రామంగా దమ్మన్నపేట నిలుస్తుందన్నారు. పలువురు నాయకులు, గ్రామాభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ నిధులతోనే సాధ్యం కాదని, గ్రామంపై ప్రేమతో ముందుకు వచ్చే దాతలు, అభివృద్ధిపై నిబద్ధతతో పనిచేసే పాలకవర్గం, సహకరించే ప్రజలు కలిసి పనిచేస్తేనే శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఉదారంగా విరాళాలు అందించిన దాతలను గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలపై నియంత్రణ ఏర్పడటంతో పాటు మహిళలు, విద్యార్థినులు, వృద్ధులు మరింత భద్రతతో సంచరించే అవకాశం కలుగుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. నేరాల నివారణతో పాటు అవసరమైన సందర్భాల్లో విచారణలకు కూడా ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడనున్నాయి. సర్పంచ్ తొగరి రాజమణి లక్ష్మీపతి, ఉపసర్పంచ్ చిలువేరి లతిక, తిరుపతి, వార్డు సభ్యులు బండ్ల నరేష్, మొనుగూరి లింగయ్య, నలువాల భూమయ్య, కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, నాయకులు రాచర్ల హన్మండ్లు, ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, పోడేటి దిలీప్, గాజుల శ్రీనివాస్, తోట రాజారాం తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫ్లెక్సీ ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఐసా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి

గణపురం,జూలై02ప్రభాతవార్త,

గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామం జంక్షన్ లో ఏర్పాటుచేసిన డాక్టర్ బి ఆర్!! అంబేద్కర్ ఫ్లెక్సీ ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఐసా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి డిమాండ్ చేశారు, గురువారం గాంధీనగర్ గ్రామం ధ్వంసం చేసిన స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ!! మద్యం మత్తులో ట్రాక్టర్ నడుపుతూ వచ్చిన మంకు శ్రీకాంత్ అనే వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు, గాంధీనగర్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు,

కెజిబి విద్యాలయంలో ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశం

హాజరు పట్టికలు, స్టోర్ రూమ్ పరిశీలన



పలిమెల, జూలై 02,ప్రభాత వార్త:

మండలంలోని పంకెన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని రికార్డులను, మోలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ముందుగా విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడిన ఎంపీడీఓ.. పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయంలోని స్టోర్ రూమ్, వంటగదిని ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంటల్లో కేవలం నాణ్యమైన కూరగాయలను మాత్రమే వినియోగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహారం విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.అలాగే, పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థుల హాజరు రిజిస్టర్లను ఆయన నిశితంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణను తనిఖీ చేసిన ఎంపీడీఓ సాయి పవన్.. పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ తదితర విషయాల్లో మరింత మెరుగైన వసతులు కల్పించే దిశగా సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు.వారి వెంట కేజీబీవి సిబ్బంది ఉన్నారు.

కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృత పర్యటన

అంగన్వాడీ, పాఠశాలలు, ఆర్డీఓ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

గర్భిణులు, చిన్నారుల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం



కాటారం, జూలై 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలను తనిఖీ చేసి, సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా అంకుశాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చిన్నారుల ఆరోగ్యం మరియు విద్యా పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం లబ్ధిదారులకు బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు.

మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచడంతో పాటు, విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కాటారం ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సబ్ డివిజన్ పరిధిలోని బల్క్ ల్యాండ్ సమస్యలు, సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పరిష్కారంతో పాటు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ అంశాలపై చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ రవీందర్, వ్యవసాయ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సీడీపీఓ రాధిక, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు మరియు వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ సోదారి కల్పన, ఉప సర్పంచ్ కర్క ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఆల్ ఇండియా బీడీ ఫెడరేషన్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



దేశంలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్నారని, అనేక సమస్యల పై చర్చించి భవిష్య పోరాటాలు నిర్వహించడం కొరకు బీడీ కార్మికుల జాతీయ మహాసభ జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి సుతారి రాములు పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యవర్గ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలోని బీడీ పరిశ్రమలలో పనిచేసి బీడీ కార్మికుల హక్కుల సాధన కొరకు సంక్షేమ పథకాలు అమలు కొరకు కార్మిక చట్టాలను కాపాడుటకు ఈ బీడి వర్కర్స్ ఫెడరేషన్ పనిచేస్తుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రైవేటీకరణ చేస్తూ ఉన్న బీడీ పరిశ్రమను నిర్వీరం చేస్తుందని, ప్రధానంగా బీడీ పరిశ్రమపై జీఎస్టీ పనులు విధించిందన్నారు. బీడీ కట్టలపై డేంజర్ గుర్తులు ముద్రించి అమ్మకాలపై అనేక ఆంక్షలు విధిస్తూ బీడీ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికుల చట్టాలు హక్కులు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నిర్వీరం చేస్తుందన్నారు. బీడీ పరిశ్రమ ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా దేశవ్యాప్తంగా ఒకే వేతనం ఇవ్వాలని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎండి మోలానా ఉపాధ్యక్షులు కె.వి అనసూయ కొక్కుల శాంత కూన గోదావరి, సహాయ కార్యదర్శి తిరునారి లక్ష్మణ్, ఆరే రంగారెడ్డి, హనుమల్ల గంగాధర్, ఎన్నం రాధా తదితరులు పాల్గొన్నారు

మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతి ప్రారంభం

సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహణ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రీ ప్రైమరీ (యూకేజీ) తరగతిని ఘనంగా ప్రారంభించారు. మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దుంపాల నివేదిత-మనోజ్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించి చిన్నారులకు విద్యాభ్యాసంలో తొలి అడుగు వేయించారు.ఈ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు అక్షరాల పరిచయం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రీ ప్రైమరీ విద్యను అందుబాటులోకి తీసుకురావడం వల్ల గ్రామీణ ప్రాంత చిన్నారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, గ్రామ సర్పంచ్ దుంపాల నివేదిత-మనోజ్ రెడ్డి, ఉప సర్పంచ్ తేలు రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చాలి

కలెక్టర్ హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 2, ప్రభాతవార్త :

జిల్లాలోని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ భవన సముదాయంలోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలకు, చిన్నారులకు, రోగులకు అవసరమైన చికిత్స, మందులు, పరీక్షలు సమయానికి అందేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవస రమైన పరికరాలు, మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోగులను అత్యవసర పరిస్థితుల్లో తరలించేందుకు అంబులెన్స్ సేవలు సిద్ధంగా



ఉండాలని, వైద్య సిబ్బంది సమ యపాలన పాటిం చాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ, వైద్య విద్యా బోధన, మెరుగైన వసతుల కల్పనపై కూడా చర్చిం చారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సూపరిం టెండెంట్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

భూ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 2, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ సదానందం తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులను పాఠశాలలకు పంపించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్, పైపు లైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి సందర్శించారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవలో కొత్త చరిత్ర సృష్టించిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ

-సభ్యుల సహకారంతో ఒకే రోజు 101 సేవా కార్యక్రమాలు

-క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్

రామగిరి ప్రభాతవార్త

నూతన లయోనిస్టిక్ సంవత్సరం ప్రారంభం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ ఆధ్వర్యంలో, జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం పిలుపు మేరకు ఒకే రోజు 101 వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెల్ఫేర్ ఆఫీసర్ తుల ప్రీతి, కల్వచర్ల గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బూర్గు భూమయ్య, బేగంపేట గ్రామానికి చెందిన గుండా సరిత లయన్స్ క్లబ్ సభ్యత్వాన్ని స్వీకరించగా, వారికి డా. శరణ్య యాదవ్ ఇంటర్నేషనల్ సభ్యత్వ సర్టిఫికెట్లు మరియు లయన్స్ క్లబ్ పిన్‌లను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా నిత్యావసర సరుకుల పంపిణీ, పోషకాహార పంపిణీ, ప్రముఖుల సన్మానం, నిరుపేదలకు బీమా సదుపాయం కల్పించడం, మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిర్మూలన కోసం క్లాత్ మరియు పేపర్ బ్యాగుల పంపిణీ, పుస్తకాల పంపిణీ, మొక్కల పంపిణీ, డయాబెటిస్ వైద్య శిబిరాలు, నేత్రదాన అవగాహన, హెల్మెట్ అవగాహన, చైల్డ్ క్యాన్సర్ అవగాహన, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు తదితర 101 సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా పన్నూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ. 25 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను దాతలు కూన్‌సోత్ లలిత కృష్ణ, మర్రి సుధారాజు గారి సహకారంతో ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, "సేవే లయన్స్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం. సమాజంలోని ప్రతి వర్గానికి



ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం మా బాధ్యతగా భావిస్తున్నాం. సభ్యులందరి సహకారం, దాతల ప్రోత్సాహంతో ఒకే రోజు 101 సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజ అభివృద్ధికి మా వంతు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కాటం సత్యం, కోశాధికారి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు బుచ్చన్న పటేల్, డిస్ట్రిక్ట్ కమిటీ చైర్‌పర్సన్ మేకల మారుతి యాదవ్, వివిధ కమిటీల చైర్‌పర్సన్లు గంట వెంకటరమణారెడ్డి, మొలుమూరి శ్రీనివాస్, గుండ శ్రీనివాస్, మాచర్ల లావణ్య, పట్నం వసుంధర, లక్ష్మీనారాయణ, మర్రి శరణ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ టీచర్ పేరెంట్ సమావేశం కు సిడిపిఓ సంపద కుమారి పాల్గొని గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహార సేవలను వివరించారు ఈ సందర్భంగా సిడిపిఓ, సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లను వాటికి సంబంధించిన పోషక ఆహారాలను గర్భిణులు బాలింతలు పిల్లలు సద్వినియోగం చేసుకుంటే పిల్లలు శారీరక ఉంటూ మానసిక ఎదుగుదల పెరుగుతుందని పిల్లలకు మంచి అలవాట్లు మరియు మేధా శక్తి పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ఉపసర్పంచ్ గోపతి శ్రీలత సిడిపిఓ సంపద కుమారి అంగన్వాడీ టీచర్లు ఉమా మహేశ్వరి, రమాదేవి, స్వరూప,సుమలత,ప్రమీల మరియు ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

నిరుద్యోగ మైనారిటీ యువతీ, యువకులకు అగ్రశ్రేణి కంపెనీలలో శిక్షణతో కూడిన ఇంటర్న్‌షిప్ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప' పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 6 లేదా 9 నెలల పాటు ఇంటర్న్‌షిప్ ఉంటుందని, ఇందులో భాగంగా ఒకేసారి ఇచ్చే గ్రాంట్, నెలకు రూ. 9,000చొప్పున ఆర్థిక సహాయం,అందజేయబడుతుందని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి, విద్యార్హతలు 10వ తరగతి, 12వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.00 లక్షల లోపు ఉండాలని, ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గజ్జెల రాజు

ముస్తాబాద్ ప్రభాత వార్త:ముస్తాబాద్ మండల నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా గజ్జెలరాజు గురువారం నియమితులైనారు. నా నియామకానికి సహకరించిన సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించి నందుకు పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు.



ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో గురువారం బాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలను ఉద్దేశించి, సఖి కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి వివరించారు. సమాజంలో బాలికలు వ్యవహరించాల్సిన తీరును మరియు సామాజిక మాధ్యమాల దుర్వినియోగం గురించి పేర్కొన్నారు. విద్యార్థులు చెడు దారిలో వెళ్లకుండా అవగాహన ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజయ్య, జెండర్ స్పెషలిస్ట్ దేవిక, అర్చన, ఐసిపిఎస్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి గగన్, సఖి సెంటర్ భాద్యులు కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



కదం తొక్కిన కర్షకులు..!

- సైడ్ వాల్ నిర్మాణంతో గంగనాల ఆయకట్టుకు ముప్పు
- అధికారులను నిలదీసిన రైతులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



గోదావరి నదిపై నిర్మించిన సదర్ మార్ట్ బ్యారేజ్ వద్ద సైడ్ వాల్ (అడ్డుగోడ) నిర్మాణం చేపడితే గంగనాల ఆయకట్టుకు సాగునీరు అందదని, దీంతో వేలాది ఎకరాలు ఎడారిగా మారే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అధికారులను నిలదీసి వినతిపత్రం సమర్పించారు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో గురువారం గంగనాల ఆయకట్టు పరిధిలోని వేములకుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, అలాగే మల్లాపూర్ మండలంలోని నడికుట, మొగిలిపేట్, ఓబులాపూర్, సంఘేం శ్రీరాంపూర్, దామరాజుపల్లి, వాల్గొండ గ్రామాల రైతులు సమావేశమయ్యారు. గంగనాలకు వచ్చే నీటి ప్రవాహానికి అడ్డుగా సైడ్ వాల్ నిర్మాణం చేపట్టరాదని ఏకగ్రీవంగా తీర్మానించారు.రైతులు నిర్మాణ ప్రాంతానికి వెళ్లి నిరసన చేపట్టేందుకు సిద్ధమవుతున్న విషయం తెలుసుకున్న సదర్ మార్ట్ బ్యారేజ్ అధికారులు గ్రామానికి చేరుకుని రైతులతో చర్చించారు.

అధికారులను నిలదీసిన రైతులు

నిర్మల్ జిల్లా పొన్‌కల్ - జగిత్యాల జిల్లా మూలరాంపూర్ గ్రామాల మధ్య నిర్మించిన సదర్ మార్ట్ బ్యారేజ్ రెండు జిల్లాల రైతులకు ఉపయోగపడాలని భావించినా, గంగనాల ఆయకట్టుకు సైడ్ వాల్ నిర్మాణం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం



పూర్తయితే సుమారు 6 వేల ఎకరాలకు సాగునీరు అందకుండా పోతుందని పేర్కొంటూ బ్యారేజ్ ఈఈ అనిల్, డీఈ సురేందర్, ఏఈ నవీన్ కుమార్‌లను నిలదీశారు. వెంటనే సైడ్ వాల్ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

అధికారులకు వినతిపత్రం

ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్, ఏఈ కవిత, ఎస్ఐ నవీన్ కుమార్ సమక్షంలో రైతులు బ్యారేజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల పరిధిలోని తొమ్మిది గ్రామాల సుమారు 6 వేల ఎకరాల ఆయకట్టుకు ఎలాంటి సాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

1959లో నిర్మితమైన గంగనాల ప్రాజెక్టు

1959లో అప్పటి మంత్రి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో వేములకుర్తి సమీపంలో గోదావరి నదిపై గంగనాల ప్రాజెక్టు నిర్మించబడింది. వేములకుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, నడికుట, మొగిలిపేట్, ఓబులాపూర్, దామరాసుపల్లి, సంఘేం శ్రీరాంపూర్, వాల్గొండ గ్రామాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మించారు. ప్రస్తుతం ఖరీఫ్, రబీ రెండు పంటలకు ఈ ఆయకట్టు ద్వారా నీరు అందుతోంది.సదర్ మార్ట్ బ్యారేజ్‌తో గంగనాలకు అన్యాయం?తెలంగాణ ప్రభుత్వం నిర్మల్-జగిత్యాల జిల్లాల రైతులకు సాగునీరు అందించేందుకు పొన్‌కల్-మూలరాంపూర్ మధ్య గోదావరి నదిపై 55 గేట్లతో సదర్ మార్ట్ బ్యారేజ్ నిర్మించింది. అయితే బ్యారేజ్ నిర్మాణ సమయంలో గంగనాల ఆయకట్టుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసి నీటి సరఫరా కొనసాగిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పుడు సైడ్ వాల్ నిర్మాణంతో గంగనాలకు నీరు చేరే మార్గం మూసుకుపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల దశాబ్దాలుగా సాగునీరు పొందుతున్న రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

విమర్శ నిర్మాణాత్మకంగా ఉండాలి

కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం 8 నెలల కృషి చేస్తున్న
కొందరు నన్ను బదనాం చేసినారు
ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విమర్శ అనేది నిర్మాణాత్మకంగా ఉండాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు గురించి గత 8నెలలుగా కృషి చేస్తున్న అన్నారుకొంత ఆలస్యం కావడం వాస్తవం కాని కొందరు ఇష్టా రీతిన మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్న అన్నారు గత ప్రభుత్వంలో పండ్ల మార్కెట్ కు వాలంతరి భూమి కేటాయించినపుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం అయినా కూడా స్థలం కేటాయింపు లో ఆలస్యం అయింది అని మీడియా మిత్రులకు అధికారులకు కూడా తెలుసు అని అన్నారు.వాళంతరి అనేది అటానమస్ సంస్థ.వాటర్ అండ్ ల్యాండ్ రీసెర్చ్ సంస్థ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయం పై దృష్టి సారించాయి.అందువల్ల కెవి కి కొంత స్థలం కేటాయింపు విషయం లో ఆలస్యం అయింది.వాలాంతరి లో శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కొందరు తెలిసి తెలియక మాట్లాడుతున్నారు.కేవీ తో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కూడా తక్కువ స్థలం కేటాయించారు.ఈరోజు క్యాబినెట్ లో కేంద్రీయ విద్యాలయం కి స్థలం కేటాయింపు అవుతుంది.కేవీ డిప్యూటీ డైరెక్టర్, డి ఇ ఓ కలెక్టర్ ,కేవీ కరీంనగర్ ప్రిన్సిపల్ వచ్చి పాత ఎస్సీ కార్యాలయం లో నిర్వహణకు ఆమోదం తెలిపారు.చల్గల్ లో 5ఎకరాల భూమికి కలెక్టర్ అడ్వాన్స్ పొసిషన్ ఇచ్చారు.పూర్తి స్థాయి లో కేంద్రీయ విద్యాలయం కేటాయింపులకు మాత్రం క్యాబినెట్ ఆమోదం కావాలని తెలిసి ,మంత్రి కూడా క్యాబినెట్ లో ఆమోదం కోసం ప్రయత్నం చేస్తామని నాతో

చెప్పారు.కేంద్రీయ విద్యాలయం కోసం నేను చేసిన ప్రయత్నం ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు.దళితుడు మంత్రిగా ఉండడం సీనియర్ నాయకునికి ఇష్టం లేదు.అందువల్లనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సర్కార్ ను దింపుతాం అని అంటున్నారు.నాకు మంత్రి అయ్యే అర్హత ఉంది అని అంటున్నారు.జగిత్యాల అభివృద్ధి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ విశేష కృషి చేస్తున్నారు.చల్గల్ లో 7ఎకరాలు స్పోర్ట్స్ కాంప్లెక్స్ ,కేంద్రీయ విద్యాలయం 5ఎకరాలు 50కోట్ల విలువైన రాష్ట్ర స్థలం కేటాయించడం జరిగింది అన్నారు.మంత్రులు,ఎంపీ తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అని,చల్గల్ లో వాలాంతరిలో వ్యవసాయ అభివృద్ధి కి కేంద్ర నిధులు కోసం ఎంపీ సహకారం అవసరం.ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ,మాజీ టి పి సి సి సెక్రటరీ బండ శంకర్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ముజీభ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్ ,కొత్త మోహన్, అడువల లక్ష్మణ్ ,పిప్పరి అనిత,మైనార్టీ నాయకులు చాంద్ పాషా,రేపల్లె హరి కృష్ణ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ ,కౌన్సిలర్ లుపిట్ట ధర్మరాజు, క్యాడసు నవీన్ ,ప్రశాంత్ రావు, మల్లేశం గౌడ్, నలువల సురేష్ ,రాజు,యూత్ నాయకులు కత్రోజ్ గిరి ,శరత్ రావు,ముకేష్ ఖన్నా, సాయి, చెట్టే భార్గవ్ , దయాళ శరత్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రీప్రైమరీ తరగతులను మండల విద్యాధికారి (ఎంఈవో) బండారు మధు, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో గణేష్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ఆశీర్వదించారు. అనంతరం మండల విద్యాధికారి బండారు మధు మాట్లాడుతూ, ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస శ్రావణ్, ఉపసర్పంచ్ సతీష్ యాదవ్, ఏఈపీసీ చైర్మన్ బోడ భాగ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, మోనిక, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత.. కేసు నమోదు.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము లో నీ పోతిరెడ్డి పల్లి గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ నుండి అక్రమంగా అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు ,డ్రైవర్లు పి.సాయి కృష్ణ,నాగపురి అరవింద్, జీల పరశురాములు తమ ట్రాక్టర్లలో బుధవారం రాత్రి ఇసుకను తరలిస్తుండగా ,నమ్మదగిన సమాచారం మేరకు దాడిచేసి ట్రాక్టర్ల తోపాటు వాటి యజమానుల ను స్టేషన్ తరలించి కేసు లు నమోదు చేసినట్లు గురువారం ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో 10 డయాలసిస్ బెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త :

జగిత్యాల పట్టణంలోని పాత బస్ స్టాండ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 డయాలసిస్ బెడ్లను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఉత్తర తెలంగాణలోనే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న ప్రధాన వైద్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుండటం ఆనందంగా ఉందన్నారు. ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ బ్లాక్‌లలో రోగుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, వాటి నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. జగిత్యాలతో పాటు నిర్మల్, మంచిర్యాల జిల్లాలు, గోదావరి అవతలి ప్రాంతాల నుంచి వచ్చే రోగుల్లో గణనీయమైన సంఖ్యలో ప్రజలు ఇక్కడే చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా సింగిల్ యూజ్ (డిస్పోజబుల్) విధానంలో డయాలసిస్ సేవలు అందించడంతో పాటు, ఎరిత్రోపాయిటిన్, ఐరన్ కరెక్షన్ వంటి చికిత్సలను కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌తో బాధపడుతున్న డయాలసిస్ రోగుల కోసం ప్రత్యేక బెడ్‌ను ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రజారోగ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.మెడికల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు జగిత్యాలను ఉత్తర తెలంగాణలో ప్రధాన మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డిపార్ట్‌మెంట్ డా. సుభాష్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఏవో వేణు, నరేష్, విజయ్ రెడ్డి, కౌన్సిలర్స్ పిట్ట ధర్మరాజు, కూతురు శేఖర్, బొలుసాని శ్రీనివాస్, కోరే జయ గంగమల్లు, జంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, ప్రశాంత్ రావు, హచ్ టీవీ సూర్యం, మాజీ చైర్మన్ గిరి నాగ భూషణం, నాయకులు రేపల్లె హరికృష్ణ, చందా పృథ్వీ, మెడికల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

తెలంగాణ సాంస్కృతిక సారధి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో గురువారం గాంధీ చౌక్ లో సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన కళాకారుల జీతాలను సకాలంలో వారి ఖాతాల్లో జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు. కళాకారుల కుటుంబాల జీవనోపాధికి భరోసా కల్పించే ఈ నిర్ణయం ఎంతో అభినందనీయమని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని కళాకారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి



ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వంతడుపుల గణేష్, టీం లీడర్ పొత్తూరి రాజు, తెలంగాణా సాంస్కృతిక సారధి సీనియర్ కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి, అకునూరి దేవయ్య, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పర్శరాములు, పూడూరి సంజీవ్, అనుముల శిరీష కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

గొల్లపల్లిలో పశువులకు లంపీ వైరస్ నిరోధక టీకాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని గొల్లపల్లి,చింతకుంటపల్లె గ్రామాల పశువులకు గురువారం లంపి వైరస్ నిరోధక టీకాలు వేశారు.గ్రామ సర్పంచ్ రడం లక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ,రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని,ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి పూర్ణచంద్రిక,ఉపసర్పంచ్ ఒరుపుల లక్ష్మణ్ మరియు వార్డు సభ్యులు పత్రిఅంజయ్య,దాసరి ఎల్లయ్య,రడం బాబాయి,అజయ్ ఉన్నారు.

గ్రామ గ్రామాన ఉచిత యోగా శిక్షణ శిబిరాలు



గభీరావుపేట, ప్రభాతవార్త:

కోటి సూర్య నమస్కారాల ప్రపంచ రికార్డు-2027 లక్ష్యంగా ప్రతి గ్రామంలో ఉచిత యోగ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ యేలిగేటి కృష్ణ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో శుక్రవారం నుండి నుండి మంగళవారం వరకు ప్రతిరోజూ ఉదయం 5:30 గంటల నుండి 7:00 గంటల వరకు ఉచిత యోగ శిబిరం నిర్వహించ బడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ శిబిరం ఆచరణతో బీపీ, షుగర్, ఊబకాయం, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పి, తదితర ఆనారోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని వివరించారు. కోటి సూర్య నమస్కారాల "ప్రపంచ రికార్డు స్థానంలో మన గ్రామం కూడా భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. గ్రామంలోని మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు అందరూ ఈ ఉచిత యోగ శిబిరంలో పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సగౌడ్, యోగా శిక్షకుడు పెరిమెల్లి దేవయ్య, కరాటే మాస్టర్ విక్రమ్, మార్నింగ్ వాకర్స్ మిత్రులు సుంకోజు రమేష్, దేవసాని కృష్ణ, కామిడి సంజీవ రెడ్డి, నాగరాజు, దోసల శంకర్, ప్రకాష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మునిగెల రాజు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.సిరిసిల్ల నియోజకవర్గానికి సంబంధించి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను అధిష్టానం బుధవారం రాత్రి ప్రకటించింది.తంగళ్లపల్లి మండల అధ్యక్షుడిగా సారంవల్లి గ్రామానికి చెందిన మునిగేలా రాజు నియామకమయ్యాడు.మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా తన నియామకానికి సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ లకు మునిగల రాజు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన మునిగేలా రాజు తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకత్వానికి, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,మండల మాజీ ప్రెసిడెంట్ టోనీలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని,మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మునిగేలా రాజు పేర్కొన్నారు..

రైతులకు అందుబాటులో కందుల విత్తనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని రైతులకు కందుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి ప్రవీణ్ తెలిపారు.నబ్బి డీపై రైతులకు ఈ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.నాలుగు కిలోల కందుల విత్తనాల ప్యాకెట్ సబ్సిడీ అనంతరం రూ.400కే అందుబాటులో ఉంటుందని వివరించారు.ఆసక్తి గల రైతులు సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అర్హులైన రైతులు త్వరగా విత్తనాలను పొందాలని ఆయన కోరారు.నాణ్యమైన విత్తనాలతో సాగు చేస్తే మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

గ్రామ పంచాయతీ ఆవరణంలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదం జరిగేలోపు చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి

నూతనకల్.. జూలై 02 ప్రభాతవార్త..

మండల పరిధిలోని య డవల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకర పరిస్థితిలో ఉండటంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి ప్రతిరోజూ ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుండగా, ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిన రక్షణ కంచె లేకపోవడం, భద్రతా ప్రమాణాలు సరిగా లేకపోవడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఈ ప్రాంతంలో తరచూ సంచరిస్తుండటంతో ప్రమాద భయం నెలకొంది. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ కంచె ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు..

సిరిసిల్ల వార్త

ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బిఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హుల పేర్లు చేరకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన అభ్యంతరాలు, దరఖాస్తులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అందరిదని వివరించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని బిఎల్ఓలకు సూచించారు. సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ గా సత్యనారాయ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ గా బిజెపి సీనియర్ నాయకులు గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చేపూరి సత్యనారాయణ గురువారం నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆదేశాల మేరకు, బీజేపీ రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాష్ జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కమిటీని నియమించారు. కమిటీలో భాగంగా జిల్లా కన్వీనర్‌గా చేపూరి సత్యనారాయణ ను నియమించారు. నియామకం పట్ల రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జాయింట్ కన్వీనర్ భోగ రవి కుమార్, జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి లను సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా సూరదేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సూర దేవరాజు ని పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా నియమకాని సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా గ్రంధాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ "సర్"అవగాహన సదస్సు

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి, దావ వసంత

బీర్పూర్ ప్రభాత వార్త





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని నరసింహలపల్లి గ్రామంలో గల శ్రీకృష్ణ యాదవ సంఘం భవనంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, జెడ్పీ తొలి మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, యువజన నాయకులు తాటిపర్తి సి.కె. రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు బూత్ ఏజెంట్లకు క్షేత్రస్థాయి విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సదస్సుకు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. బీర్పూర్ ప్రాంతంపై తనకు ప్రత్యేక అభిమానముందని, వైఎస్సార్ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా బీర్పూర్‌కు జూనియర్ కళాశాల మంజూరు చేయించామని, అలాగే జగిత్యాలకు ఉత్తర ద్వారమైన కలమడుగుకమ్మనూరు వంతెనను నిర్మించామని గుర్తుచేశారు. గతంలో రోలవాగు తెగి రైతులు నష్టపోతే తానే స్వయంగా ఉద్యమించి నీళ్ల విడుదల చేయించానని, రైతులను ఆదుకోని ప్రజాప్రతినిధులు ఎందుకని ప్రశ్నించారు. గడిచిన ఆరేళ్లుగా గంగపుత్రులు ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు లేవని, ఇప్పుడు కరెంట్ పోతుంటే ప్రభుత్వానికి బాధ్యత లేదా అని నిలదీశారు. గతంలో చంద్రబాబు నాయుడి కాలంలో కరెంట్ కష్టాలు చూడలేకే కేసీఆర్ రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమం చేపట్టారని, విద్యుత్ కోతలే ఉద్యమానికి మూలకారణమన్నారు. నేడు కరెంట్ కోతలతో రైతు అర్ధాకలితో ఉన్నాడని, ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏ పార్టీలో ఉన్నారో కూడా తెలియడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబీమా మాయమైందని, రైతు కూలీలకు ఇస్తానన్న రూ.1000 ఊసే లేదన్నారు. ప్రపంచంలోనే బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, ఈ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వడం లేదని మండిపడ్డారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినా, దానికి తగ్గట్టు కొత్త బస్సులు పెంచకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని జీవన్ రెడ్డి విమర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుమన్, నాయకులు సుభాష్ యాదవ్, కొలుముల రమణ, మసర్తి రమేష్, జితేందర్ యాదవ్, ముక్క శంకర్, రీక్కుల ప్రభాకర్, ఆడెపు తిరుపతి, వీరేష్ మరియు గ్రామాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వికసిత్ భారత్ బిల్డతాన్ 2025లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ఘనత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:







కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "వికసిత్ భారత్ బిల్డతాన్ 2025" పోటీల్లో కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి బహుమతి సాధించారు.పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎండి.యాసర్ అబాసి,సిహెచ్. మహత్, కె.విగ్నేష్‌లు తమ గైడ్ టీచర్ సి.శివ కృష్ణ మార్గదర్శకత్వంలో నిత్య జీవితంలో ఎంతగానో ఉపయోగపడే ఒక వినూత్న పరికరాన్ని రూపొందించారు."సేఫ్ హోమ్ ఎగ్జిట్ గ్యాస్ టర్న్ ఆఫ్ డివైస్" పేరుతో వీరు ప్రదర్శించిన ఈ ప్రాజెక్ట్ న్యాయ నిర్ణేతలను ఎంతగానో ఆకట్టుకుంది. సాధారణంగా ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లేటప్పుడు గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ ఆఫ్ చేయడం మర్చిపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతుంటాయి.ఈ సమస్యకు పరిష్కారంగా విద్యార్థులు ఈ పరికరాన్ని తయారు చేశారు.ఈ సాంకేతికత ద్వారా ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో సిలిండర్ ఆఫ్ చేయకపోతే వెంటనే అలర్ట్ సిగ్నల్స్ వస్తాయి. అంతే కాకుండా, గ్యాస్ సిలిండర్ ఆఫ్ చేస్తేనే ఇంటి తలుపులు క్లోజ్ అయ్యేలా ఈ డివైస్‌ను డిజైన్ చేశారు. దీనివల్ల ప్రమా దాలను పూ ర్తిగా నివారించే అవకాశం ఉంటుం దని విద్యార్థులు వివరించారు.జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి,పాఠశాల కీర్తిని పెంపొందించిన విద్యార్థులను,వారికి మార్గ దర్శకత్వం వహించిన గైడ్ టీచర్ శివకృష్ణను పాఠశాల ప్రిన్సిపల్ డి.సరితా దేవి, వైస్ ప్రిన్సిపల్ కే.నాగేష్,ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల ఆవిష్కరణ పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అక్రమంగా నిర్మించిన మసీదును తొలగించాలి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



నూక పెల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీలో అక్రమంగా నిర్మించిన మసీదును తొలగించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జగిత్యాల జిల్లా కలెక్టర్ కి గురువారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లింగంపేట్ శ్రీనివాస్, సిపెల్లి రవీందర్, ఏ సి ఎస్ రాజు, ఆంకర్ సుధాకర్, కౌన్సిలర్ నిమ్మల నాగ రాజు సిరిపురం శ్రీనివాస్ , గట్టుపెల్లి జ్ఞానేశ్వర్,శేఖర్ రావు, బుర్ర ప్రమోద్ ,ఎర్ర శ్రీనివాస్, సురేష్, మహేష్, గోడిశేల నాగరాజ్, రాకేష్, బిక్షపతి, వంశీ, సాగర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు

వృద్ధుల కేసుల్లో నోటీసులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:

వృద్ధ తల్లి దండ్రులను పోషించకుండా వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్న కొడుకులు, కోడళ్ళకు, వారసులకు జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. ధర్మపురి మండల కేంద్రానికి చెందిన చుక్క రమ, ఇదే మండలం పెద్ద నక్కలపేట కు చెందిన గూడూరి లచ్చవ్వ, రాయికల్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ అలీం, ఇదే మండలం కొండా పూర్ గ్రామానికి చెందిన బియ్యని రాజి రెడ్డి,చింత లూర్ గ్రామానికి చెందిన అనుపురం నాగయ్య,జగిత్యాల మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆకుల భూమక్కలకు సంబందించిన కొడుకులు, కోడళ్ళకు, కూతురులకు, వారసులకు ఈ నెల జులై 4 వ తేదీ శనివారం జగిత్యాల డివిజన్ ఆర్డీ వో కార్యాలయం లోని వయో వృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ కోర్టులో హాజరు కావాలని ట్రిబ్యునల్ చైర్మన్ అయిన రెవిన్యూ డివిజనల్ అధికారి పి. మధు సూదన్ నోటీసులు జారీ చేసినట్లు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లి దండ్రుల సమాచారం కోసం తెలిపారు.

రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మానుకోవాలి

నరెడ్ల గౌతమ్ రెడ్డి



కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో యూరియా యాప్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు పూర్తిగా అనవసరమని కాంగ్రెస్ నాయకులు, తిప్పాయిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు, వార్డు సభ్యుడు నరెడ్ల గౌతమ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూరియా అక్రమ వినియోగాన్ని అరికట్టడంతో పాటు దళారి వ్యవస్థకు చెక్ పెట్టేందుకు యాప్ ఆధారిత పంపిణీ విధానాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులకు అవసరమైన యూరియా పార దర్శకంగా అందడమే కాకుండా, సమతుల్య ఎరువుల వినియోగంపై అవ గాహన పెంపొందించి పంటల దిగుబడులను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలం గాణ రైతు సంక్షేమ రాష్ట్రంగా ముందుకు సాగుతోందని, చొప్పదండి నియోజకవర్గంలోని ఏ మండలంలోనూ యూరియా కొరత తలెత్తకుండా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వ హిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.

జగిత్యాల వార్త



ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...!

రాయికల్ ప్రభాతవార్త:



విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి అభ్యసించిన విద్యార్థులు తాలూకా శ్రీరామ్, గుమ్మడి అక్షర ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించగా గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులను సాల్వ,మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు.తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు.ఉత్తమ మార్కులు,బాసర త్రిబుల్ ఐటీ లో సీట్లు వచ్చేలా విద్య బోధన చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ సందర్భంగా అభినందించార.ఈ కార్యక్రమంలో ,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆడెపు రాం ప్రసాద్,పులి రమేష్, సాంబారు శ్రీనివాస్,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్,రవీందర్,మల్లేశం,నాగరాజు,పద్మజ, తిరుమల,గంగాధర్, సత్యనారాయణ,శివానందం,యాస్మిన్ ఫాతిమా,శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



మొక్కలు నాటి సంరక్షి ంచాలని జగిత్యాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ తెలిపారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భావి తరాలకు కాలుష్యరహితమైన, ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంగీతా రాణి, శ్రీలత, సుజాత, ప్రొఫెసర్ వరప్రసాద్‌తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ముసుగులు తొలగింపుపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

రసమయి చర్యకు కాంగ్రెస్ డిమాండ్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రతిష్టించిన మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తొలగించినందుకు నిరసనగా గురువారం కాంగ్రెస్ పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగింపునకు బాధ్యుడైన రసమయితోపాటు అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరిమి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్ఎండీ సీఐ రమేశ్ కు ఫిర్యాదు చేశారు.ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రతిష్టించిన మహనీయుల విగ్రహాలకు ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి అనుమతులు లేనందున ఆ విగ్రహాలను ఆవిష్కరించకుండా ముసుగులు వేసి ఉంచారు. అయితే రసమయి బాలకిషన్ తన అనుయాయులు, ఆ పార్టీ నాయకలతో కలిసి విగ్రహాలకు వేసిన ముసుగులను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముసుగులు తొలగించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఇది ముమ్మాటికీ నిబంధనల ఉల్లంఘనేనని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని, మాజీ ఎమ్మెల్యే అయినంత మాత్రాన చట్టాన్ని చేతిలోకి తీసుకుంటారా?" అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ప్రశ్నించారు. మహనీయుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించిన రసమయి బాలకిషన్‌పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తాం" అని నాయకులు హెచ్చరించారు. మహనీయులను సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ ఆందోళనతో బస్ స్టాండ్ పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరిమి అరుణ్ కుమార్ మాట్లాడుతూ దళితులను మోసం చేసిన రసమయి బాలకిషన్ దొంగచాటుగా మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ఛీత్కారానికి గురైన రాజకీయ నిరుద్యోగిగా మిగిలిన బాలకిషన్ ఇప్పుడు విగ్రహాల పేరిట రాజకీయం చేయాలని చూస్తున్నరని ఆయన ఎద్దేవా చేశారు. మహనీయుల విగ్రహాలకు ఈ పరిస్థితి రావడానికి రసమయి కారణమని, గత బీఆర్ఎస్ హయాంలో ఆర్టీసీ అనుమతి పొందకుండానే విగ్రహాలు పెట్టినప్పుడు అనుమతి పొందాలనే సోయి ఎందుకు లేకుండా పోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అనుమతి పొందకపోవడం రసమయి వైఫల్యం కాదా అని సూటిగా ప్రశ్నించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోటి రూపాయల సుడా నిధులో మహనీయుల విగ్రహ స్థలంలో సుందరీకరణ పనులు చేపట్టి త్వరలో కనీవినీ ఎరుగని రీతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రాం విగ్రహాలను ఆవిష్కరించే సన్నాహాల్లో ఉండగా, దొంగచాటుగా వచ్చి రసమయి ముసుగులు తొలగించారని అరుణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇది రాజకీయ అక్కసుతోనే రసమయి ఈ చర్యకు పాల్పడినట్టు ఆయన చెప్పారు. ఈ మహనీయుల ప్రతిష్టను, గౌరవాన్ని పెంచే రీతిలో విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మ ణ్, దళిత నాయకులు అలువాల కోటి, మాతంగి అనిల్, రెడ్డిగాని రాజు,మామిడి అనిల్ కుమార్, మేడి అంజయ్య, కృష్ణబాబు, ఉప్పులేటి రాజు, కనుకం అశోక్, కనుకం కుమార్, చెన్నబోయిన రవి, పెరుక రవీందర్, అసోద శ్రీనివాస్, వంశీ, నగునూరి శ్రీనివాస్, తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సునిల్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, పెంచాల కిషన్ రావు, ముస్కు ఉపేందర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రాజేశ్వరి,బండెల మహేందర్, పెరుక రవీందర్, రాములు యాదవ్, మీస సత్యనారాయణ,రామకృష్ణ, బొట్ల కిషన్, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేశ్, రమేశ్, చంద్రాకర్, బాపురావు,అజయ్ తోపాటు వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఘనంగా హజ్రత్ షేర్ అలిబాబా 63వ ఉర్సు ఉత్సవాలు

ఘనంగా సందల్ మహోత్సవం..సందల్, చాదర్ సమర్పించిన దివంగత హాజీరాబి వారసులు

దర్గా ను సందర్శించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

అలుగునూర్ పరిధిలోని కరీంనగర్ శివారు కేబుల్ బ్రిడ్జి పక్కనే గల హజరత్ షేర్ అలీ బాబా రహ్మతుల్లా అలైహి 63వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నగరంలో షాసాహబ్ మొహాల్ల నుండి స్థానిక ముస్లింలు, దర్గాహ్ వ్యవస్థాపకురాలు దివంగత హాజ్రత్ హాజీరాబి, కుమారుడు హసన్ వారసుడైన అబ్దుల్ వసీం బారీ, ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీగా సందల్ గ్రంథ లేపనంతో పాటు ప్రత్యేక చాదర్ ను తీసుకెళ్లి హాజ్రత్ షేర్ అలిబాబా రహ్మతుల్లా అలైహి సమాధికి సందల్ పూసి, చాదర్ సమర్పించారు. అనంతరం కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం దర్గాను సందర్శించారు. సీపీ తో పాటు ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మోలాన అలీముద్దీన్ నిజామి, జామ మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ రియజోద్దీన్ ఖాద్రి, మోలాన ఖయుమ్ జియాయి, సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మొయిజ్, ఫహీం, వాజిద్, యూసుఫ్, ఉమర్, అమాన్, జమాల్, అర్మాన్, ఉస్మాన్, అలీం, ఫైజ్ లు దుఆ చేశారు. సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో బిర్యానీతో 2000 మంది ఉర్సుకు వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. కరీంనగర్, మానకొండూర్, నుస్తులపూర్, ఎల్ఎండి కాలనీ, చింతకుంట ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్గాహ్ ఉర్సు ఉత్సవాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు తిమ్మాపూర్ సిఐ బొల్లం రమేశ్ కు, తిమ్మాపూర్ ఎస్సై అన్వర్ లకు దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్ పోలీసులు, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



సీసి రోడ్డు నాణ్యత పై పర్యవేక్షణ కరువు

10వ వార్డు సభ్యురాలి ఆవేదన

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని పది, మూడో వార్డుతో రెండు వార్డులు కలిపి సిసి రోడ్డు పోసినారు. కానీ దాని క్యూరింగ్ నిమిత్తం నీళ్ల పోయడం మర్చిపోవటం తో బాటు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదుంటూ పదవ వార్డు మెంబర్ కారంపురి తార ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ సీసీ పై ఎండు గడ్డి వేసి వదిలి వేశారని,తక్షణమే అధికారులు పై సీసీ రోడ్డు నిర్మాణం కనీస ప్రమాణాలు పాటించే విధంగా విచారణ జరిపి దీనిపై చర్య తీసుకోవాలి అని వార్డు మెంబర్ కోరుతున్నారు. గ్రామం లో సీసీ రోడ్ల నిర్మాణం లో నాణ్యతకు సంబంధించిన నిబంధనలు పాటించటం లేదని, కనీసం సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఇష్టారాజ్యంగా సీసీలు పోయడం బాదాకరమని అంటున్నారు.



బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీపై అవగాహన సదస్సు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీపై అవగాహన సదస్సును గురువారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేక్యల్ ప్లెక్సస్ నిపుణుడు డాక్టర్ పి. ప్రకాష్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయమాట్లాడుతూ, బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీ అనేది చేతికి రక్తప్రసరణ,కదలికలను అందించే నరాలు దెబ్బతినడం వల్ల వస్తుందని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, అందునా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే యువతలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని పేర్కొన్నారు.నరాలు దెబ్బతిన్నప్పుడు చేయి చచ్చుబడటం, కదలికలు లేకపోవడం, స్పర్శ తెలియకపోవడం, భుజం లేదా మోచేయి భాగంలో బలహీనత వంటి లక్షణాలు ఉంటాయన్నారు. అయితే అవగాహన లోపంతో చాలామంది సరైన సమయంలో వైద్యులను సంప్రదించకుండా ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిజియోథెరపీపై మాత్రమే ఆధారపడకుండా, సరైన సమయంలో నిపుణులైన సర్జన్లను సంప్రదించడంతో నరాల మరమ్మతులు, టెండన్ ట్రాన్స్ఫర్ వంటి అధునాతన చికిత్సలతో చేతికి తిరిగి కదలికలు స్పర్శను తీసుకువచ్చే అవకాశం ఉందని వివరించారు.



కరీంనగర్ వార్త



ఎన్నికల వాతావరణాన్ని తలపించిన అల్ఫోర్స్ ఎన్నికలు

ప్రజాస్వామ్యానికి మూలం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులకు బాల్యదశ నుండే నాయకత్వపు లక్షణాలను అలవర్చాలని, వివిధ రకాల ఎన్నికల గురించి తెలియపరచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లి అల్ఫోర్స్



ఇటెక్నో పాఠశాలలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల వాతావరణ తలపించే విధంగా నిర్వహించినటువంటి హౌస్ ఎలక్షన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు...ప్రజాస్వామ్యంలో ఓట్లనే అభ్యర్థించడం చాలా కీలకమైనదని, అత్యుత్తమ ఓట్లు రావడానికి చాలా కృషి చేయాలని చెప్పారు..పాఠశాల ప్రాంగణంలో హౌజ్ ఎలక్షన్స్ పురష్కరించుకొని వివిధ విభాగాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఓటు హక్కు చాలా విలువైనదని,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని బాధ్యతయుతమైన ప్రతినిధులను ఎన్నుకోవాలని తెలిపారు.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు....

పరీక్ష పలితాలు విడుదల

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని యుజి ఆరవ,నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఏప్రిల్ 2026లో నిర్వహించిన ఈ పరీక్షలకు సంబంధించి బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ ఫలితాలను విశ్వవిద్యాలయ అధికారులు అధికారికంగా గురువారం ప్రకటించారు. ఈ ఫలితాలను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్,పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్, అదనపు పరీక్షల నియంత్రణాధికార్లు డా. శ్రీవాణి, డా. రమాకాంత్,డీన్ డాక్టర్ జాఫర్ సమక్షంలో విడుదల చేసినట్లు పేర్కొన్నారు.ఫలితాలపై రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ కోరుకునే విద్యార్థుల కోసం అధికారులు గడువును ప్రకటించారు. అర్హులైన విద్యార్థులు వారి కళాశాలల ద్వారా ఆన్‌లైన్ విధానంలో జూలై 12, 2026 లోపు రీవాల్యుయేషన్ లేదా రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.అలాగే జవాబు పత్రాల నకలు (జీరాక్స్ కాపీ) పొందాలనుకునే విద్యార్థులు జూలై 15, 2026 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఫలితాలు,పూర్తి మార్కుల వివరాల కోసం శాతవాహన విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.satavahana.ac.in ను సందర్శించవచ్చని పరీక్షల నియంత్రణాధికారి పేర్కొన్నారు.

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.13 లక్షల కోట్ల బకాయిలు చెల్లించాలి

-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడలేదు అనే నానుడిని గుర్తుచేస్తూ, తెలంగాణతో పాటు హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రూ. 1.13 లక్షల కోట్ల బకాయిలను చెల్లించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మోసపూరిత హామీలు నేటికీ అమలుకాకపోవడంతో రాష్ట్ర రైతాంగం తీవ్ర నిరాశకు, ఇబ్బందులకు గురవుతోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన బకాయిలను ఆయన లెక్కలతో సహా వివరించారు. రాష్ట్రంలో మూడు విడతల రైతుబంధు కింద రూ. 30,000 కోట్లు, కౌలు రైతులకు ఇచ్చిన రైతుబంధు హామీ మేరకు రూ. 22,500 కోట్లు బాకీ ఉందన్నారు. అలాగే రూ.49,500 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం రూ. 20 వేల కోట్లు మాత్రమే చేశారని, మిగిలిన రూ. 29,500 కోట్లు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున ఇవ్వాల్సిన మొత్తానికి సంబంధించి రూ. 15,000 కోట్లు, అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వనందుకు రూ. 16,000 కోట్లు.. ఇలా మొత్తంగా కలిపితే రైతులకు రావాల్సిన బకాయిలు రూ. 1,13,000 కోట్లుగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ముందుగా ఈ బకాయిలన్నింటినీ వారి ఖాతాల్లో జమ చేయాలని, ఆ తర్వాతే విజయోత్సవాలు జరుపుకోవాలని కౌశిక్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తెలంగాణ రైతాంగం గమనిస్తోందని హెచ్చరించారు. తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.





దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్ పంపిణీ..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ గంగిశెట్టి జగదీశ్వర్, తన మాతృమూర్తి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ద్వారా, జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమంలో ఉన్న 35 మంది దివ్యాంగ విద్యార్థులకు గురువారం 35బెడ్ షీట్స్, 35



టవల్స్ ను, స్వీట్స్, పళ్ళను వితరణ చేశారు. ఈ సందర్భంగా గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ మా అమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మధుర అమ్మ ట్రస్ట్ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు బెడ్ షీట్స్, టవల్స్, పళ్ళు,స్వీట్స్ పంపిణీ చేసినందులకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మా అమ్మ మధుర అమ్మ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నానని, దివ్యాంగ పిల్లలు భగవంతునితో సమానమని, మునుముందు ఈ ఆశ్రమానికి ఇంకా అనేక రకాలుగా సహాయం అందిస్తానని గంగిశెట్టి జగదీశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన గంగిశెట్టి జగదీశ్వర్ ప్రాణ మిత్రులు రిటైర్డ్ టీచర్ ఇనుగాల ప్రసాద్ మాట్లాడుతూ గంగిశెట్టి మధుర అమ్మ ట్రస్టు ద్వారా నా మిత్రుడు జగదీశ్వర్ ఎంతోమందికి చేయూత ఇస్తున్నారని దివ్యాంగులకు ఇట్లాంటి వితరణ చేసినందుకు ఆనందంగా ఉందని, నా వంతు సహకారం కూడా దివ్యాంగ పిల్లలకు తప్పనిసరిగా అందిస్తానని ఆయన అన్నారు. ఇలాంటి సహకారం అందించినందుకు గంగిశెట్టి జగదీశ్వర్, ఇనుగాల ప్రసాద్,గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ వారందరికీ మా పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టుగా ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.

బేతిగల్ లో బెల్ట్ షాపుల నిషేధానికి ... పంచాయితీ పాలక వర్గం తీర్మానం.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము బేతిగల్ గ్రామమూలో నడుస్తున్న బెల్ట్ షాపుల వలన గత కొంత కాలంగా యువకులు,కూలీలు ,రైతులు మద్యానికి బానిసై,తమ పనులు చేసుకోకుండా కుటుంబ సభ్యులతో గొడవడుతున్నందున,కుటుంబ సభ్యుల విన్నపం మేరకు గురువారం సర్పంచ్ చొప్పరి సారమ్మ సారయ్య అధ్యక్షతన మెజారిటీ పాలక వర్గం గ్రామములోని బెల్ట్ షాపుల నిషేధానికి తీర్మానం చేశారు.దీని ప్రతినీ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు స్థానిక ఎస్సై ఆవుల తిరుపతికి అందజేశారు.



మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో నిర్మించనున్న విఓ భవనం నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కొంకట మోనిక గురువారం రోజున భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొంకట మోనిక మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందని అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో డి సి సి కార్యదర్శి ,వార్డు సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి,అందె సంపత్, పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు, దేశిని రాజయ్య, గంప సత్యం, విఓఏ అధ్యక్షులు,సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు స్థానికులు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



వైద్యుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం ఉపేక్షించం...!

-- విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్న డీసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణ ప్రసాద్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం ఆయన ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల పనితీరును, రోగులతో వారు వ్యవహరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల ఎవరైనా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో ఇటీవల విధుల్లో అలసత్వం వహించిన డాక్టర్ రమేష్‌కు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేశామని, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు.



బాల్య మిత్రునికి ఆపన్న హస్తం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

కష్టకాలంలో తోడుండేదే నిజమైన స్నేహం అని మండలంలోని తుమ్మనపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు నిరూపించారు. గ్రామానికి చెందిన నిరుపేద ఎల్కపెల్లి శ్రావణ్ కూతురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న శ్రావణ్ పదవ తరగతి మిత్రులు గురువారం అతడి ఇంటికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచి, తక్షణ ఆర్థిక సాయంగా రూ. 12,000 నగదును అందించి తమ స్నేహ ధర్మాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి రాజు, శ్రీనివాస్ తదితర స్నేహితులు పాల్గొని మిత్రుడికి భరోసా ఇచ్చారు.



ముందస్తు అరెస్టు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలో తెలంగాణ అమరవీరుల స్మారక నిర్మాణం కోసం 250 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన చేపట్టిన భూపోరాటానికి మద్దతుగా హైదరాబాద్‌కు బయలుదేరిన జమ్మికుంట మండల ఇన్‌చార్జి అంబాల హరీష్‌ను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఉప్పల్‌లో నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా అంబాల హరీష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను చిరస్థాయిగా నిలబెట్టేందుకు నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలో 250 గజాల స్థలాన్ని ప్రభుత్వం వెంటనే కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోందన్నారు. ఈ క్రమంలో చేపట్టిన భూపోరాటానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడాన్ని నాయకులు ఖండించారు.



రాష్ట్రంలో విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

విద్యారంగ సమస్యల పరిష్కారానికై

జులై 10న విద్యాసంస్థల బంద్ కరపత్రం విడుదల



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి అని ఏ ఐ ఎస్ ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. జులై 10న వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, ఏ ఐ ఎస్ బి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఎసఎఫఐ జిల్లా కార్యదర్శి జిల్లెల ప్రశాంత్, ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి ఈర్ల రామచందర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించాలనే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను సకాలంలో అందించాలని, మధ్యాహ్నం భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మన్న సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ మరియు ఎంఈఓ, డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేసి జిఓ నెంబర్ 7, 8, 9 లను రద్దు చేయాలని, ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్నం భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలన్నారు. అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు, హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి ఆధునాతన భవనాలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపాలని, ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు కరెంటు, ఇంటర్నెట్, త్రాగునీరు, వంట షెడ్లు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని, విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని, విద్యాహక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఐదు లక్షల విద్య భరోసాలు, ఉచిత లాప్టాప్ లు అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరల పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎసఎఫ్ నాయకులు తడిగొప్పుల అనూప్ సాయి, రాఘవ సన్నీ, ఎసఎఫఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, కాంపెల్లి రాహుల్, రోహిత్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రంజా



పెద్దపల్లి, ప్రభాతవార్త: అతితక్కువ కాలంలోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అని బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు అరుణ్ రంజా స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరుణ్ రంజాతో పాటు మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రఫీని జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్ గురువారం జిల్లా కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా అరుణ్ రంజా మాట్లాడుతూ 12 యేళ్ళ నరేంద్రమోదీ పాలనపై దేశవ్యాప్తంగా జెన్ జీ యువత ప్రశంసలు కురిపిస్తోందని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాన్ని మనస్ఫూర్తిగా విశ్వసిస్తోందన్నారు. అందుకే ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బిజెపి ఘనవిజయం సాధిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో బొగ్గు కుంభకోణం జరిగితే మొట్టమొదటిగా స్పందించింది కేంద్రమంత్రి కిషన్ రెడ్డేనన్నారు. బిఆరఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని 30 యేళ్ళు వెనక్కి తీసుకెళ్ళాయని విమర్శించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రెండు పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని అరుణ్ రంజా తీవ్రంగా ఖండించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, భారతీయ జనతా పార్టీపై దుష్ప్రచారం చేసినా 2029 లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, నాయకులు గాదరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుండే బుకింగ్ సద్వినియోగం చేసుకుంటున్నా రైతులు

ఓదెల,ప్రభాతవార్త:



ప్రస్తుత వానాకాలం సీజన్ లో యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 6937 బస్తాలు రైతులు వివిధ ఎరువుల దుకాణాల్లో కొనుగోళ్లు చేశారని మండల వ్యవసాయ అధికారి బిర్రు భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. ప్రస్తుతం 8258 యూరియా బస్తాలు రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు రైతు సోదరులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేటపుడు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు ఏ పంట వేసిన ఎకరాకు 2 బస్తాలు బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది అని అన్నారు యాప్ లో భూ విస్తీర్ణం మొత్తం నమోదు చేయాలి అని ఈ సందర్భంగా తెలిపారు యూరియా బుకింగ్ యాప్ లో ఏమైనా సమస్యలు ఉన్నట్లు ఐతే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలని ఏవో భాస్కర్ తెలిపారు.

నేడు దిశ సమావేశము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దిశ సమావేశం శుక్రవారం ధర్మపురి అర్వింద్ , లోకసభ సభ్యులు, నిజామాబాద్ పార్ల మెంటరీ నియోజక వర్గం , చైర్మన్ జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ (దిశ) కమిటీ ఆద్వర్యంలో నిర్వహించబడు. జగిత్యాల జిల్లా సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశము ఉదయం గం.10.00ని.లకు సమీకృత జిల్లా కార్యాలయముల భవన సముదాయము (కలెక్టరేట్) సమావేశహాల్, జగిత్యాల నందు నిర్వహించబడును.

రాగినేడులో వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపెల్లి మండలం రాగినేడు గ్రామంలో ముదిరాజు కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి రూరల్ ఎస్సై మధుకర్, గ్రామ సర్పంచ్ సోమకుమార్ హాజరై, అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ముదిరాజు కులస్తులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎస్సై మధుకర్ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజల మధ్య ఐక్యత ఎంతో అవసరమని, అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే గ్రామం ప్రగతి పథంలో ముందుకుసాగుతుందని వివరించారు. సర్పంచ్ సోమకుమార్ గారు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి, గ్రామం పంటలు సమృద్ధిగా పండి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నారు. అలాగే అన్ని కులాల ప్రజలు వారి వారి రంగాల్లో అభివృద్ధి చెంది, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ముదిరాజు కుల పెద్దలు, అధ్యక్షులు గుర్రాల లింగయ్య, ఉపాధ్యక్షులు నేరెళ్ల లక్ష్మ ణ్, మహిళలు, కుల బాంధవులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

29వ వార్డులో మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటన



పెద్దపల్లి, ప్రభాతవార్త: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలి అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. వార్డు సందర్శనలో భాగంగా గురువారం ఆయన 29వ వార్డు ఎస్ ఆర్ ఆర్ ఫైర్ వర్క్స్ గల్లీ, వైష్ణవి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను వార్డు కౌన్సిలర్ ఇల్లందుల రజని కృష్ణమూర్తి, స్థానిక ప్రజలు శాలువతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన శానిటేషన్ పనులను పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ఎంతో కష్టపడుతున్నారని, ప్రజలు తమ ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో 29వ వార్డులో 1 కోటి 70 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి పనులు త్వరలోనే మొదలు పెడతామని చైర్మన్ ప్రకటించారు. వైష్ణవి కాలనీలోని ఓపెన్ ప్లాట్ యజమానులు తమ ప్లాట్లను శుభ్రం చేసుకోకపోతే మున్సిపల్ చట్ట ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ కర్ణకర్, ఎలక్ట్రిషన్ పులిపాక నరేష్, లైన్ మెన్ ఆనంద్, సిబ్బంది బోరగల్ల శుక్ల, సాతురి రాజు, కనుకుంట్ల సరిత పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కందునూరిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం మాజీ ఎంపీటీసీ పన్నాల హనుమక్క-రాములు, మాజీ సర్పంచ్ పన్నాల తిరుపతి, ఉప సర్పంచ్ మహేష్‌తో పాటు గ్రామ పెద్దలు విజయ రమణారావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోనేరుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామాలు ముందుకు సాగాలి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం చేస్తున్న కృషి అభినందనీయమని, అన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకొని ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. ఈ మేరకు కోనేరుపల్లి గ్రామంలో ఇంటింటికి జ్యూట్ బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమం లో భాగంగా గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చేతులమీదుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ కార్యక్రమంను ప్రారంబించారు.కోనేరుపల్లి గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కొనేరుపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా చేయాలనే సంకల్పంతో 200 రూపాయల ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగ్ లను ప్రతి ఇంటికి ఒకటి చొప్పున ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందని సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు తెలిపారు. పాఠశాల వద్ద శ్రీ దీపిక హాస్పిటల్ వారిచే ఉచితంగా ఆరోగ్య పరీక్షలు మందుల పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. కావున గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. చిన్న అడుగు వేద్దాం... ప్లాస్టిక్ రహిత భవిష్యత్తును సాధిద్దాం అని పాలకవర్గం పిలుపును ఇచ్చారు.

హామీలు నెరవేర్చాలని అడిగితే దాడి చేయిస్తారా?

కవితక్కపై పోలీసుల దాడి అమానుషం

తెలంగాణ రాష్ట్ర సేన నియోజకవర్గ ఇంచార్జి మ్యాకల తిరుపతి

చొప్పదండి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగంగా ఉద్యమ కారులకు 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బోడుప్పల్ వెళుతున్న తెలంగాణ రాష్ట్ర సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్కపై పోలీసులు దాడి చేసి అక్రమ అరెస్ట్ చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర సేన నియోజకవర్గ ఇంచార్జి మ్యాకల తిరుపతి అన్నారు. ఉద్యమ కారులకు ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ నిరసన చేయనీయకుండాకవితను అక్రమంగా తీసుకెళ్లడమే కాకుండా ఇదేంటని ప్రశ్నించిన లీడర్లు, ఉద్యమకారులను తోసివేయడం దారుణమన్నారు. అరెస్ట్ చేసి కవిత ను పోలీసులు బలవంతంగా చేతులపై అమాంతం ఎత్తుకెళ్తున్నప్పుడు జరిగిన తోపులాటలో పోలీసులు కవితక్కని పెద్దపెద్ద రాళ్లపై కింద పడేశారని, తోపులాట తాకిడికి పోలీసులు కూడా ఆమె మీద పడడంతో తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు ఆందోళనలు విరమించే ప్రసక్తేలేదని మ్యాకల తిరుపతి హెచ్చరించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలో పలు గ్రామాలలో వివిధ కారణాలతో పలువురు మృతి చెందగా, గురువారం బాధిత కుటుంబాలను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించారు,ఈ సందర్భంగా, ఓబులాపూర్ గ్రామంలో కుసుమ నరసయ్య, నూక పెల్లి గ్రామంలో ఓలాపు నాగరాజు లక్ష్మి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ముత్యంపేట లో ఇటీవల దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాల పాలై ఇంటికి తిరిగివచ్చి చికిత్స పొందుతున్న సయ్యద్ ను కూడా కలిసి జరిగిన సంఘటన వివరాలు తెలుసుకొని పరామర్శించారు, బీ ఆర్ ఎస్ నాయకులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, తాటిపాముల రాజేందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు అజార్, గుర్రం మల్లేశం,బడుగు లచ్చయ్య , కొండగట్టు మాజీ డైరెక్టర్ కొంక నరస య్య అరుణ్, మాజీ ఉపసర్పంచ్ కొండబ త్తిని శ్రీనాథ్, రమేష్, బీరయ్య రవితేజ, సంజీవ్ ,వంశి శ్రీనివాస్ గౌడ్, రాయ నర్సు పాల్గొన్నారు



నిరుపేద మహిళ మృతి సర్పంచ్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం ఓబులాపూర్ లో నిరుపేద వృద్ధురాలు మ్యాక అంజవ్వ (55) కటిక పేద జీవితం గడుపుతుంది, సొంత గూడు లేక కనీసం గజం స్థలం కూడా లేని దుర్భర జీవితం తో ఎక్కడ పని దొరుకుతే అక్కడ ఉండి కడుపు నింపుకొని జీవితం వెళ్ళదీస్తుంది, ఈ క్రమంలో ఆమె హఠాత్తుగా అనారోగ్య బారిన పడగా ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రాణాలు దక్కలేవు, కాగా అంజవ్వ కు ఇల్లు లేకపోవడంతో మృతదేహం గురువారం రాత్రి గ్రామానికి చేరుకొంది, దీంతో స్పందించిన గ్రామ సర్పంచ్ గ్యాదం కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులను సహాయంతో సర్పంచ్ స్వయానా దగ్గర ఉండి వర్షం లెక్కచేయకుండా అంత్యక్రియల కార్యక్రమాలను జరిపించారు,

కోతుల బీభత్సం.. పాఠశాలకు వెళ్లే విద్యార్థి కి గాయాలు

గణపురం,జూలై02 ప్రభాతవార్త,

గణపురం. మండల కేంద్రంలో కోతుల బీభత్సం పాఠశాలకు వెళ్లే ఆరవ తరగతి విద్యార్థి పడిదల వర్షిత ను తీవ్రంగా కరిచి గాయపరిచాయి, గురువారం గణపురం మండల కేంద్రానికి చెందిన పడిదల విజయేందర్ సింధూర కుమార్తె వర్షిత ప్రవేట్ పాఠశాలకు వెళుతున్న క్రమంలో పాఠశాల ముందు కోతులు ఒక్కసారిగా దాడి చేసి గాయపరిచాయి. వర్షిత కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని కోతులను, తరిమారు, గాయపడ్డ చిన్నారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు.

ఓటరు జాబితా కు ప్రజలు సహకరించాలి

తాహసిల్దార్ రాజేశ్వరరావు

గణపురం,జూలై02ప్రభాతవార్త,

గణపురం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా కు ప్రజలు సహకరించాలని తాహసిల్దార్ రాజేశ్వరరావు, పేర్కొన్నారు, గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బిఎల్ఓ ల తో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమం జూన్ 25, 2026 నుండి ప్రారంభమైందని బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారన్నారు, 18 ఏళ్ల నిండిన కొత్త ఓటర్లు నమోదు చేసుకోవడానికి, చిరునామా మార్పులు, తప్పుల సవరణలకు ఇదే సరైన సమయమని సూచించారు.ఓటర్లు ఫారంలో ఫోటో, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్, తల్లిదండ్రుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. 2002 సర్ జాబితాలో తల్లిదండ్రులు లేదా గ్రాండ్‌పేరెంట్స్ పేరు ఉంటే ఆ వివరాలు కూడా తెలుపాలన్నారు,ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునేవారు http://voters.eci.gov.in వెబ్‌సైట్‌లో ఫారం డౌన్‌లోడ్ చేసుకొని నింపి అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. ప్రజలందరూ బి ఎల్ ఓ లకు సహకరించాలన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ల జాబితాలో చేర్పించాలని, అనర్హులను తొలగించేందుకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఆర్ ఐ, బి ఎల్ ఉన్నారు.

చొప్పదండి వార్త

ఆపన్న హస్తం తూడి లచ్చన్న నేస్తం

ఆర్థిక చేయూతను అందిస్తున్న సామాజికవేత్త

రామడుగు,ప్రభాతవార్త:



రామడుగు మండల కేంద్రం కు చెందిన చెందిన మామిడి అంజయ్య, మామిడి రమేష్, జిట్టవేణి మల్లయ్య లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చొప్పదండి నియోజకవర్గ ప్రముఖ సామాజిక సేవకులు తూడి లచ్చన్న ముదిరాజ్ మానవతా దృక్పథంతో స్పందించి, వారి వైద్య చికిత్సల నిమిత్తం ఒక్కొక్కరికి ఆర్థిక సహాయంగా 5,000 రూపాయల చొప్పున అందజేశారు.ఈ సందర్భంగా లచ్చన్న మాట్లాడుతూ, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొయిజ్, గ్రామ పెద్దలు , ముదిరాజ్ కులస్తులు, యువకులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీ పై పత్తి విత్తనాలు పంపిణీ

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి రైతు వేదిక లో గురువారం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కపాస్ కాంతి 202627 పథకం క్రింద వానాకాలం పంటకు అధిక సాంద్రత పత్తి సాగు విధానాన్ని(హెచ్ డి పి ఎస్/క్లోజర్ స్పేసింగ్) పద్ధతిలో రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు పంపిణీ చేశారు.ఈ పథకంలో రైతులకు అనేక లాభాలు ఉన్నాయి. పత్తి పంట సాధారణ సాగు విధానంలో వచ్చే దిగుబడి కన్నా 30!! అధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. పత్తి కాయలన్నీ ఒకేసారి పగలడం జరుగుతుంది తద్వారా డిసెంబర్ నెల వరకు పూర్తి కాతను ఏరుకోవచ్చును.ఈ కార్యక్రమంలో ఏ డి ఎ చొప్పదండి ప్రియదర్శిని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మునిసిపల్ కార్పొరేషన్ చైర్మెన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్లారెడ్డి, చొప్పదండి మండల వ్యవసాయ అధికారి మమత ,ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్యజ్యోస్న, కవిత, సంపత్, యోగేశ్వర్ కాట్నపల్లి, చొప్పదండి గ్రామాల రైతులు, అధికారులు పాల్గొన్నారు.

బల్వంతపూర్ లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామానికి చెందిన జోగు అనిల్ కు మంజూరై నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోగా, గురువారం గృహ ప్రవేశ కార్యక్రమానికి గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారునికి కుటుంబానికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, సర్పంచులు తైదల కరుణ గణేష్, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి,దారం ఆదిరెడ్డి తో పాటు నక్క అనిల్ ,దొమ్మటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

నగదు కోసం యూనియన్ బ్యాంక్ వద్ద రైతులు, ఖాతాదారుల పడిగాపులు

ప్రభాత వార్త కోనరావుపేట:

కోనరావుపేట యూనియన్ బ్యాంక్‌లో నగదు కొరత కారణంగా రైతులు, ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే బ్యాంకు ఎదుట బారులు తీరిన ప్రజలు గంటల తరబడి వేచి చూసినా, అందరికీ నగదు అందలేదు.గత కొన్ని రోజులుగా బ్యాంకులో తగినంత నగదు లేకపోవడంతో నేడు డబ్బులు అందుతాయనే ఆశతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో బ్యాంకుకు చేరుకున్నారు. ఇదే సమయంలో రైతు భరోసా, సామాజిక పెన్షన్ల నగదు జమ కావడంతో నగదు ఉపసంహరణ కోసం రద్దీ మరింత పెరిగింది.అయితే నగదు పరిమితంగా ఉండటంతో పలువురు ఖాతాదారులు నిరాశతో వెనుదిరిగారు. వ్యవసాయ పనులు, కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చుల కోసం నగదు అవసరమైన సమయంలో బ్యాంకులో డబ్బులు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన



వ్యక్తం చేశారు.యూనియన్ బ్యాంక్‌లో తగినంత నగదు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఖాతాదారులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం, సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని రైతులు, ఖాతాదారులు విజ్ఞప్తి చేశారు.

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం..

రీసర్వేలో రైతులు భాగస్వాములు కావాలి

జిల్లా అదనపు కలెక్టర్ లత

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి రీసర్వే కార్యక్రమం భూ రికార్డులను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి రైతులకు శాశ్వత హక్కులను కల్పించే దిశగా కీలక అడుగని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శనివారంపేట గ్రామంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూముల ఖచ్చితమైన కొలతలు, హద్దుల నిర్ధారణ, రికార్డుల నవీకరణ ద్వారా భూ వివాదాలను తగ్గించి పారదర్శకమైన రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి రైతు తన భూమికి సంబంధించిన వివరాలను సరిచూసుకొని, సర్వే సమయంలో అధికారులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. సర్వే బృందాలు గ్రామాల్లో పర్యటించే సమయంలో రైతులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, పట్టాదారు పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర



భూ సంబంధిత ఆధారాలను సిద్ధంగా ఉంచాలని కోరారు. భూ హద్దుల విషయంలో ఎలాంటి సందేహాలు లేదా అభ్యంతరాలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రీసర్వే పూర్తయిన తర్వాత భూములకు సంబంధించిన రికార్డులు మరింత ఖచ్చితంగా నమోదు కావడంతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలు తగ్గుతాయని, రైతులకు ప్రభుత్వ సేవలు వేగంగా అందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అదనపు సంచాలకులు కిషన్ ప్రసాద్, తహసీల్దార్ డి. నరేష్, ఎంపీడీవో స్వరూప, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్, రైతులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏఐ టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు

జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు ఈరోజు స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో తెలంగాణ ప్రభుత్వ మరియు కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి "అక్క-అన్న ఏఐ మెంటర్స్" కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తు ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ - ఏఐ) ఆధారంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఏఐ, కోడింగ్, కంప్యూటర్ నైపుణ్యాలను తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఇవి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి వినూత్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ కేఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు తెలంగాణ



ప్రభుత్వం, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ చేపట్టిన అక్క-అన్న ఏఐ మెంటర్స్ కార్యక్రమం ఎంతో దూరదృష్టితో కూడుకున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా 70 ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెడుతున్నామని వారన్నారు నోడల్ అధికారి డా.సాయి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏఐ కోడింగ్ డిజిటల్ టెక్నాలజీలో నైపుణ్యాలను పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారుఈ సందర్భంగా ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అక్క-అన్న ఏఐ మెంటర్లుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కోడింగ్ ప్రాథమిక అంశాలు, ఏఐ వినియోగం, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించారు. కంప్యూటర్ ద్వారా కోడింగ్ డెమోలను ప్రదర్శించి, ఏఐ ఆధారిత అనువర్తనాలను సరళంగా వివరించారు. పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి చంద్రకళ, జిల్లా అకాడమిక్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, , ఎన్‌సీసీ అధికారి డా పి. రాజు, అక్క-అన్న ఏఐ మెంటర్స్ జిల్లా నోడల్ అధికారి , కె. శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, అక్క-అన్న ఏఐ మెంటర్స్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేములవాడ వార్త

మృతుని కుటుంబానికి గల్ఫ్ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన యెల్ల శ్రీనివాస్ (42) అనే గల్ఫ్ కార్మికుడు ఇటీవల దుబాయ్ నుండి సెలవుపై స్వదేశానికి వచ్చి రుద్రంగి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి గల్ఫ్ గంగపుత్ర ఐక్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మృతుడి కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు తోకల శంకర్, గంగపుత్ర నాయకులు సముద్రాల తిరుపతి ,ఆర్ముల పవన్ మాట్లాడుతూ ...శ్రీనివాస్ మృతి బాధాకరమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశంలో గంగపుత్రుల ఐక్యత కోసం తమతో పాటు కలిసి పనిచేసిన శ్రీనివాస్ మరణం కలచివేసిందని పేర్కొన్నారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతడం మృతుడి కుటుంబానికి 50 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తమ సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర నాయకులు గుమ్ముల అంజయ్య, కల్లెడ నరసింహరాజు, దేశవేని మురళీధర్, తోకల పెద్దనర్సయ్య, తోకల లచ్చయ్య, గంగాధర్, చంద్రయ్య, దశరథం,చిన్న నర్సయ్య,రాజు,రాజేశం , నరేష్,ఇందయ్య,పోచయ్య, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య భూ వివాదం

ట్రాక్టర్ బావిలో పడేసిన వైనం

చందుర్తి / ప్రభాతవార్త



అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ వివాదంలో భూమిని దున్నేందుకు వచ్చిన ట్రాక్టర్ యజమానిపై దాడికి పాల్పడిన ఘటన గురువారం చందుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన మార్త మల్లేశం, లక్ష్మీరాజం అన్నదమ్ములు.... వీరికి గత కొంతకాలంగా సర్వేనెంబర్ 507 లో గల భూమిలో వివాదం నెలకొంది. ఉదయం మల్లేశం తన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ తో పొలం దున్నిస్తుండగా అక్కడే ఉన్న లక్ష్మీరాజం ట్రాక్టర్ ను ఆపి పొలం దున్నేందుకు వచ్చిన ట్రాక్టర్ యజమాని మేడిశెట్టి శంకర్ తల పై రాయితో గాయపరచడంతో పాటు అడ్డువచ్చిన అన్న మల్లేశంపై దాడికి పాల్పడ్డాడు, ట్రాక్టర్ వ్యవసాయ బావిలో పడేసినట్లు అన్న మల్లేశం ఫిర్యాదు మేరకు లక్ష్మీరాజం పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వర్షంలో నాలుగో రోజు కొనసాగిన అర్ జీ 3 ఏపీఎ ఏరియా

అధికారుల రిలే నిరాహారదీక్షలు

రామగిరి ప్రభాతవార్త తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కార సాధనలో భాగంగా సింగరేణి అర్ జీ 3 ఏపీఎ అధికారుల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఏరియా లో గురువారం నాలుగవ రోజు అర్జీ 3 ఏపీఎ అధికారుల రిలే నిరాహారదీక్షలు వర్షంలో సైతం కొనసాగాయి. నాలుగవ రిలే నిరహార దీక్ష చేస్తున్న అధికారులకు ఐఎన్టీయూసీ నేతలు, గడ్డం తిరుపతి, బెల్లం శ్రీనివాస్, కే ఎన్ చారి, మడ్డి రాజ్ కుమార్ లతో పాటు 40 మంది ఐఎన్ టియు సి నేతలు , అన్ని గనుల ఏజెంట్లు, మేనేజర్ లు , ఇతర అధికారులు సంఘీభావం తెలిపారు. సీఎంఓఏఐ సింగరేణి బ్రాంచి పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. పే అప్రైడేషన్ , పీఆర్పీ చెల్లింపుతో పాటు ఇతర డిమాండ్లపై యాజమాన్యం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టంచేశారు. జులై 13 వరకు జరిగే రిలే నిరాహారదీక్షలలో పెద్ద సంఖ్యలో అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని,దీక్షలో పాల్గొనే వారికి ప్రతీ రోజు ఏరియా అధికారులు సంఘీభావం ప్రకటించాలని కోరారు.



మంథని వార్త

మంత్రి ఆదేశాలను పట్టించుకోని తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త:

మంథని తహసీల్దార్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం (ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్) జారీ విషయంలో అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని మంథనికి చెందిన మంథని చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, ఎనిమిది మంది కుటుంబ సభ్యుల పేర్లతో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసేందుకు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లగా, అధికారులు దరఖాస్తును స్వీకరించలేదని తెలిపారు. "ఎనిమిది మంది కాకుండా రేపు తొమ్మిదో వ్యక్తి పుడితే ఎలా?" అంటూ అసభ్యకరంగా మాట్లాడి, తమను అవమానిస్తూ దరఖాస్తును తిరస్కరించారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తును స్వీకరించి, గ్రామస్థాయిలో విచారణ నిర్వహించి అర్హతలను పరిశీలించిన అనంతరం కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాల్సి ఉండగా, ఎలాంటి విచారణ లేకుండానే దరఖాస్తును తిరస్కరించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిన అధికారులు, కించపరిచే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని చంద్రశేఖర్ ఆరోపించారు. తమ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే జారీ చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా సమస్యల పరిష్కారానికి ఇచ్చిన ఆదేశాలను మంథని ఎమ్మార్వో అమలు చేయకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ప్రజలతో అనుచితంగా ప్రవర్తించిన ఎమ్మార్వోపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబానికి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని చంద్రశేఖర్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

మూతపడే దుస్థితిలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల

హరిపురం సర్పంచ్ మెంగని సమత

మూతపడకుండా తగిన చర్యలు తీసుకోవాలని వినతులు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల మూతపడే దుస్థితికి వచ్చిందని సర్పంచ్ మెంగని సమత ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని పాఠశాల మూతపడకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ముత్తారం తహశీల్దార్, ఎంపిడిఓ, ట్రాన్స్‌కో ఏఈకి గురువారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 10న జరిగిన గ్రామ సభ, జూన్ 23న జరిగిన గ్రామ పంచాయతీ సాధారణ సమావేశంలో 1వ నుండి 5వ తరగతి చదివే విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని, చేర్పించని విద్యార్థుల తల్లిదండ్రుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే ఏ పథకాలకైనా మొదటి ప్రాధన్యతగా కేటాయించకూడదని పాలక వర్గం తీర్మాణించిందని,



అదేవిధంగా బడిబాటలో భాగంగా మొత్తం పాలక వర్గం సభ్యులందరం కలిసి ప్రతివిద్యార్థి తల్లిదండ్రులను కలిసి వివరించామని తెలిపారు. అయినా కూడా విద్యార్థుల తల్లిదండ్రులు స్పందించడం లేదని, పరిస్థితి ఇలానే కొనసాగితే పాఠశాల మసివేసి పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో స్పందించి, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

– బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి



రామగిరి ప్రభాతవార్త సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి వెంటనే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి అన్నారు. రామగుండం ఆర్ జి 3 జిఎం కార్యాలయం ముందు నాలుగో రోజు కొనసాగుతున్న సీఎంఓ అధికారుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్ల నారాయణరెడ్డి గురువారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి వెలుగులు పంచే బొగ్గును ఉత్పత్తి చేసే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్సీని సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టడం ప్రభుత్వాల నిరక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగుల సంక్షేమం గురించి గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వారి న్యాయమైన హక్కుల విషయంలో మౌనం వహించడం సిగ్గుచేటని విమర్శించారు.సింగరేణి లాభాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వాలు వాటాలు తీసుకోవడంలో ముందుంటాయని, కానీ అదే సంస్థ అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న అధికారులకు రావాల్సిన పీఆర్సీ చెల్లించే విషయంలో మాత్రం నిరక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమైన వైఖరని మండిపడ్డారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ కుండా కాలయాపన చేయడం వల్ల వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, అధికారులను నిరసనలకు దిగే పరిస్థితి తీసుకురావడం ప్రభుత్వా వైఫల్యమని అన్నారు. శ్రమించే ఉద్యోగులను గౌరవించని ప్రభుత్వం అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కోల్పోతుందని వ్యాఖ్యానించారు.సింగరేణి అధికారులు అడుగుతున్నది ఎలాంటి ప్రత్యేక వరం కాదని, వారికి రావాల్సిన చట్టబద్ధమైన, న్యాయమైన హక్కేనని స్పష్టం చేశారు. వెంటనే అధికారులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్ లను, పీఆర్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అధికారులకు న్యాయం జరిగేలా బీజేపీ తరఫున అన్ని విధాలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి అధికారుల న్యాయమైన పోరాటానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చల్ల నారాయణరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపిటిసిల పోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, దొంతుల సురేష్, ఎండి జానీ, పున్నరకుష శ్రీనివాస్ చారి, ఆర్ జి త్రీ సీఎం ఓ ల అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి ఐలయ్య యాదవ్, సివిల్ డివైజయం రాజేందర్ కుమార్, శ్రీహర్ష, ప్రీతి, అధిక సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు.

ముత్తారంలో క్షుద్రపూజల కలకలం



ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం గ్రామ పంచాయతీ 6వ వార్డు సభ్యుడు మల్యాల లక్ష్మి దేవేందర్ ఇంటి ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం రాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గురువారం ఉదయం ఇంటి ముందు క్షుద్ర పూజలు చేసి ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. చెక్క బొమ్మ, కుంకుమ, పసుపు, నిమ్మకాయలు, జీడి గింజలతో క్షుద్ర పూజలు నిర్వహించడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. క్షుద్ర పూజలపై పోలీసులకు సమాచారం అందించగా, ముత్తారం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దుండగులను గుర్తించి, కఠినంగా శిక్షించి, మళ్లీ ఇలాంటి జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉద్యోగులకు విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

చందుర్తి/ ప్రభాతవార్త ఉద్యోగులకు విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంపీడీవో రాధ అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీఓ ప్రదీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, సబార్డినేటర్లను మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, నాయకులు గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మరాటి మల్లిక్,,ఏపీవో రాజయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ఓటర్ల పేర్ల నమోదు చేర్పులు మార్పులు పారదర్శకంగా చేపట్టాలి

మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్

రామగిరి ప్రభాతవార్త



ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అలాగే అర్హులైన ఓటర్ల పేర్ల నమోదు మరియు చేర్పులు మార్పులు పారదర్శకంగా నిర్వహించాలని మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ అన్నారు. రామగిరి మండలం ఆదివారం పేట (ఎన్. ఐ. ఆర్) ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి బిఎల్ఓ కన్నూరి సంధ్య, ఇల్లందుల లలిత ఇంటింటికి నిర్వహిస్తున్న సర్వేను మాజీ జడ్పిటీసీ మైధం భారతి వరప్రసాద్ గురువారం పరిశీలించారు. బిజెపి చేసే మోసాన్ని గమనించాలని ప్రజలు మోసపోవద్దని బి ఎల్ ఓ, బి ఎల్ ఏ, లు మీ ఇంటి వద్దకు వచ్చి అన్ని విధాలుగా క్షుణ్ణంగా పరిచిలించి ఫామ్ నింపి మీ ఓటును కాపాడుకోవాలని సూచించారు. ఓటర్ వివరాల పరిశీలన దరఖాస్తుల స్వీకరణలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ కార్యదర్శి వేణు, చింతల శ్రీనివాసరెడ్డి, చింతల కిషన్ రెడ్డి ,వార్డ్ మెంబర్ ఆరేల్లి విజయ , చెవుల వినోద్, మారం మల్లేష్ , ఎలువాక విజయ లక్షి ్మ పాల్గొన్నారు.

మంథని ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నీ గురువారం డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండా శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులకు అందుతున్న వైద్య సేవలను పేషెంట్ అటెండర్స్ నీ అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ తనిఖీ చేసి అనంతరం ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ పాలన పాటించాలని అన్నారు. ప్రతి వార్డులలో తిరిగి టాయిలెట్స్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి తెలిపారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధుల వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం రూ. 20 సంబంధించి వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ తో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని జిల్లా సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు. వారి వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల తో పాటు అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి/ప్రభాతవార్త చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గ్రామ ప్రజలతో కలిసి బోనాల మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

అధికారుల రిలే దీక్షకు మైనింగ్ స్టాఫ్ సంఘీభావం

అధికారుల ఆందోళన కంపెనీకి నష్టదాయకం

మైనింగ్ స్టాఫ్ కో కన్వీనర్ నాగెల్లి సాంబయ్య

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అధికారులు నిరసన కార్యక్రమాలు చేపడుతూ రిలే దీక్షలకు దిగడం కంపెనీకి నష్టం చేకూరుతుందని మైనింగ్ స్టాఫ్ కో కన్వీనర్ నాగేల్లి సాంబయ్య పేర్కొన్నారు. గురువారం జిఎం కార్యాలయం ఎదుట నాలుగో రోజు అధికారుల రిలే నిరాహార దీక్షలకు మైనింగ్ స్టాఫ్ నాయకులు సంఘీభావం తెలుపుతూ అధికారులతో కలిసి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగెల్లి సాంబయ్య మాట్లాడుతూ కంపెనీ పురోభివృద్ధిలో మరియు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత , రక్షణ తదితర అంశాలలో వారి ఆరోగ్యాన్ని మరియు ప్రాణాలను లెక్కచేయకుండా కంపెనీకి వెన్నుదన్నుగా నిలిచి ముందు వరుసలో ఉండే అధికారులు తమ న్యాయమైన హక్కులు మరియు శ్రమకు తగిన ఆర్థిక ఫలితాల ప్రయోజనాల కోసం సంవత్సరాల తరబడి వేచి చూసి తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. 10 సంవత్సరాలకు ఒక మారు ఇచ్చే పే రివిజన్లో జాప్యం, రెండు సంవత్సరాల క్రితం నుండి రావలసిన పిఆర్పి బకాయిలు ఇప్పటికీ చెల్లించడం లేదని దీనిపై అనేక దఫాలుగా యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి నివేదించిన వీరి నివేదికలు, నివేదనలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. సింగరేణిలో ఉన్న గుర్తింపు సంఘం మరియు ప్రభుత్వ సంఘమని చెప్పుకునే ప్రాతినిధ్య సంఘం ఈ సమస్యలు జోక్యం చేసుకొని అధికారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చేలా చొరవ చూపాలని సూచించారు. సింగరేణి కంపెనీలో



ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇటు కార్మికులు గాని అటు అధికారులు గానీ ఆందోళనతో పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయనీ కంపెనీలో ఇటువంటి ఆందోళనకర పరిస్థితులు సద్దుమణిగేలా గుర్తింపు సంఘం ప్రభుత్వ సంఘం గురుతర బాధ్యత వహించాలని పేర్కొన్నారు.కార్మికులతో సమన్వయంగా పనిచేసుకుంటూ కంపెనీ ఉత్పత్తికి సహకరిస్తున్న అధికారులకు మానసిక ప్రశాంతత లేకుండా ఆందోళనలు నిరసన దీక్షలు చేసే స్థితికి తీసుకురావడం ప్రభుత్వానికి మంచిది కాదని అధికారుల సంఘం నాయకులతో వెంటనే చర్చలు జరిపి వారికి రావలసిన న్యాయమైన బకాయిలను డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో అధికారుల సంఘం నిర్వహించే అన్ని కార్యక్రమాలలో మైనింగ్ స్టాఫ్ అసోసియేషన్ పూర్తి సంఘీభావంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ నాయకులు బత్తుల రమేష్, ప్రభాకర్ రెడ్డి, మోత్కూరి సాంబయ్య, మామిడి సాంబయ్య, చిప్ప శ్రీనివాస్, రామకృష్ణ, ఈశ్వర్, ప్రవీణ్, రఘుపతి రెడ్డి, అరవింద్, గుగులోతు శివ, సాదిక్, భూపాల్ రెడ్డి, మొగిలిచర్ల సురేందర్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి గడ్డం సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు గురువారం ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సంపత్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి అండగా గ్రామస్తులు స్వచ్ఛంద 24 వేల రూపాయలతో పాటు కలవేనా రాజమల్లు, ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్) మరియు డాక్టర్ పుల్లెల రాజేంద్రప్రసాద్ (కియా హాస్పిటల్) వారు వ్యక్తిగతంగా రూ.2,000 చొప్పున ఆర్థిక సహాయం అందించడంతో మొత్తం రూ.28,000 వేలు గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమరయ్య. గ్రామ,ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 28 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు కష్టకాలంలో మానవతా దృక్పథంతో స్పందించి గడ్డం సంపత్ కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమన్నారు. సహకరించిన ప్రతి ఒక్క గ్రామస్తుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రజల ఐక్యత, సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పుల్లెల సతీష్,మాజీ ఉపసర్పంచ్ ఉగ్గే కుమార్ వార్డు సభ్యులు కలవేన స్వరూప రమేష్,మాజీ వార్డు సభ్యులు ఎల్పుల ఆంజనేయులు, పుల్లెల రాజబాబు,కలవేన అభిలాష్ గడ్డం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని

పెద్దన్న-బీమన్న, మైసమ్మకు బోనం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దన్న-బీమన్న, మైసమ్మ దేవతలకు బెల్లం అన్నంతో బోనం వండి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడు సందవేణి గంగన్న మాట్లాడుతూ రైతులు సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కార్యదర్శి ఆవుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు సందవేణి సతీష్,కోశాధికారి కాలువ కొమురయ్య, సందవేణి బుచ్చన్న, మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, వార్డు సభ్యులు ఆవుల రాజశేఖర్, ఆవుల చంద్రశేఖర్, కాలువ మధు, సందవేణి ప్రభాకర్, కాలువ శ్రీనివాస్, పొలాగని నరేష్, జక్కుల శీను, జక్కుల రాము, గంగన్న యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ అడ్మిషన్లతో జాగ్రత్త

తల్లిదండ్రులను టార్గెట్ చేస్తున్న సైబర్ మోసగాళ్లు...

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



విద్యా సంస్థల్లో అడ్మిషన్ల సీజన్‌ను ఆసరాగా చేసుకుని సైబర్ మోసగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రముఖ పాఠశాలలు, కళాశాలల్లో సీట్లు ఇప్పిస్తామని చెప్పి తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా, ఫేక్ వెబ్‌సైట్లు, నకిలీ ప్రకటనల ద్వారా మోసం చేస్తున్నారు.కొంతమంది కేటుగాళ్లు నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి, రిజిస్ట్రేషన్ ఫీజు, సీటు కన్ఫర్మేషన్ ఫీజు పేరుతో డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు. డబ్బులు చెల్లించిన తర్వాత ఫోన్ నంబర్లు స్విచ్ ఆఫ్ చేయడం లేదా అందుబాటులో లేకుండా పోవడం జరుగుతోందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే ముందు సంబంధిత విద్యా సంస్థల అధికారిక వెబ్‌సైట్లు, ఫోన్ నంబర్లు, చిరునామాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, ప్రకటనలు, సోషల్ మీడియా పోస్టులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని పోలీసులు తెలిపారు.ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ..1930 సైబర్ హెల్ప్‌లైన్..కు ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలంగాణ పోలీసులు తెలిపారు.“జాగ్రత్తగా ఉండండి.. మీ భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తును కాపాడుకోండి“ అని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం మరియు ఆయన బృందం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ధర్మపురి వార్త

ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ పిల్లలు

బుగ్గారం ప్రభాతవార్త



చందయ్య పల్లె గ్రామ సర్పంచ్ గాదె మహేష్ తన ముగ్గురు పిల్లలతో పాటు గ్రామంలోని మరో 20 మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగింది . సర్పంచ్ మాట్లాడుతూప్రభుత్వ బడి – ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్యకు బలమైన పునాది అనిఅనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య వంటి అనేక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయి.మన పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడిని ఎంచుకుందాం.చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సమానత్వాన్ని పెంపొందిద్దాం అనిప్రభుత్వ బడి – బంగారు భవిష్యత్తుకు తొలి మెట్టు.అని సర్పంచ్ వివరించారు.ఈ కార్యక్రమంలో చందయ్య పల్లె పంచాయతీ కార్యదర్శి రాజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్ , ప్రధానోపాధ్యాయులు షబానా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

-72 మందికి పరీక్షలు – 38 మంది శస్త్రచికిత్సకు ఎంపిక

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం భీమ్‌రాజ్‌పల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామ ఉపసర్పంచ్ బొమ్మన రాజమ్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు.శిబిరంలో 72 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 38 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేసి కరీంనగర్‌కు తరలించారు. వారికి ఉచితంగా ఆపరేషన్లు, మందులు, కళ్లజోళ్లు, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, తాడూరి శ్రీనివాస ఆచార్య, చింతల ప్రభాకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

-సర్పంచ్ సొలం బాలకృష్ణ

బయ్యారం,జూలై 2,ప్రభాతవార్త:

గ్రామ శుభ్రత మన బాధ్యతగా తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదిద్దామని నారాయణపురం సర్పంచ్ సొలం బాలకృష్ణ అన్నారు. గురువారం డోజరు సహాయంతో గ్రామంలోని చెత్తను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామ ప్రజలు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గ్రామంలోని వీధులు, రోడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వంశీ, స్థానికులు హరీష్, బాలయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి

జిల్లా కలెక్టర్ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి, 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జీరో నమోదు, 15 లేదా అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిబంధనలు



పాటించని, సహకరించని ప్రైవేట్ పాఠశాలలకు వివరణ కోరుతూ చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులందరూ ఎఫఆరఎస్ ద్వారా హాజరు లేదా "ఆన్ డ్యూటీ" నమోదును తప్పనిసరిగా చేయాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు. ఎఫ్ ఆర్ ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్ ,మండల విద్యాధికారులు, సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోండి..

- కళ్యాణ లక్ష్మితో పాటే తులం బంగారం ఇవ్వండి

- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



మాట ఇచ్చినట్లుగా కళ్యాణ లక్ష్మితో పాటే తులం బంగారం కూడా అందించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం మున్సిపల్ పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 94 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 94,10,904 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పేదింటి ఆడపిల్లలకు మేనమామలా, ఇంటికి పెద్దదిక్కులా అండగా నిలుస్తూ ఈ పథకాన్ని ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. తొలుత రూ. 50 వేలతో మొదలైన కళ్యాణ లక్ష్మి సాయాన్ని, ఆ తర్వాత రూ. 1,16,000 కు పెంచిన ఘనత గత ప్రభుత్వానిదే అని కొనియాడారు. బాలింతల కోసం గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కేసీఆర్ కిట్‌ను ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. పాత ప్రభుత్వంపై కోపం ఉంటే ఆ పథకానికి ఇందిరమ్మ లేదా మరెవరి పేరైనా పెట్టుకోవచ్చని, కానీ ఆ మంచి పథకాన్ని మాత్రం పేదల ప్రయోజనార్థం కొనసాగించాలని హితవు పలికారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన ఆరోగ్యశ్రీ ప్రజాపయోగ పథకం కాబట్టే బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని కొనసాగించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మహిళలకు ఇస్తామన్న పింఛన్ల పెంపును వీలైనంత త్వరగా అమలు చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ... పేదల పాలిట కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని, ఇది ఆడపిల్లల కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలుస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్, కౌన్సిలర్లు కొలుగూరి సుమలత, సొల్లు సునీత, మేకల స్వరూప, గందె శ్రీనివాస్, ఇల్లందుల సమ్మయ్య, వెంకటేశ్వర్లు, ఖాలీద్ హుస్సేన్, ప్రతాప మంజుల, బొరగాల మొగిలి, కోయిల్కార్ భారతి, సర్పంచులు పోల్సాని రామారావు, కస్తూరి, స్వప్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శేఖర్, శ్రావణ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

టి. జీవన్ రెడ్డి

సారంగాపూర్, జూలై 2: ప్రభాతవార్త:

సారంగాపూర్ మండల కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి, జిల్లా పరిషత్ తొలి మాజీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కొత్త ప్రక్రియ కాదని, గతంలో కూడా అమలు చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం ఎన్నికల సంఘం అమలు చేస్తున్న విధివిధానాల్లో కొత్త నిబంధనలు తీసుకురావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. 2002 నాటి స్థానికతను ఆధారంగా తీసుకోవడం వల్ల అనేక మంది అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా వివాహమైన మహిళల ఓటు హక్కులకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ సలహా, సహకారాలతోనే ఎన్నికల సంఘం ఈ విధానాలను రూపొందిస్తోందని ఆరోపించిన ఆయన, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను తొందరపాటుగా నిర్వహించకుండా కనీసం మూడు నెలల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రక్రియ 25 శాతం కూడా పూర్తికాలేదని, దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల వివరాలను నెలరోజుల్లో పూర్తి చేయడం సాధ్యం కాదన్నారు.పశ్చిమ బెంగాల్‌లో లక్షలాది ఓట్ల తొలగింపుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్న జీవన్ రెడ్డి, తెలంగాణలో కూడా ప్రజలను గందరగోళానికి గురిచేసేలా వ్యవహరించవద్దని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించిన ఆయన, రైతు బీమా చెల్లింపులు నిలిచిపోయాయని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ఎరువులు, విత్తనాల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతు వేదికల ఉద్దేశం నెరవేరడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిందని, రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అప్పుల నిర్వహణ, పరిపాలనలో విఫలమైందని ఆరోపించిన ఆయన, ప్రజలు కోరుకున్న మార్పు ఇది కాదన్నారు. ప్రతిపక్షాన్ని బలహీనపరచడం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి బీఎల్ఏ అప్రమత్తంగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఓటరు హక్కును కాపాడేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆరెస్ పార్టీ నాయకులు తెలు రాజు,కొండ్రా రాంచంద్రా రెడ్డి,ప్రసాద్, ఆకుల రమేష్, మల్లేశం, ప్రసాద్ గౌడ్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు



పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి

పనులను త్వరగా పూర్తి చేయాలి

◆పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

◆3 కోట్ల 14 లక్షల అమృత్ 2 నిధులతో

బంధంపల్లి చెరువు కట్ట పనుల క్షేత్రస్థాయి పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాంట్రాక్టర్లను ఆదేశించారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని 1వ వార్డు బంధంపల్లిలోని చెరువు కట్టను పరిశీలించారు. అమృత్ 2 నిధులు 3 కోట్ల 14 లక్షల రూపాయలతో ఇక్కడ నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఈ మినీ ట్యాంక్ బండ్ పనులను వేగవంతం చేయాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి జాప్యం లేకుండా అనుకున్న సమయానికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక వార్డు కౌన్సిలర్ పురెల్ల శైలజ సుధాకర్, ఎంఏఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

జాతీయ రహదారులు ఎన్ హెచ్ 563 , 63 పనులు వేగవంతం చేయాలి

ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన

స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రవాణా మరియు రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ



ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ సెక్రటరియేట్ నుండి ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ హెచ్ 563 జగిత్యాల నుండి కరీంనగర్ మరియు ఎన్ హెచ్ 63 ఆర్మూర్ నుండి మంచిర్యాల వరకు పనుల వేగవంతం కోసం కరీంనగర్,జగిత్యాల జిల్లా కలెక్టర్లతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవో కోరుట్ల మెట్పల్లి , జగిత్యాల, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసిన నూతన డీడీఏ వెంకటేశ్వర రావు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: చల్గల్ వాలంతరి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర రావు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో వ్యవసాయ రంగం బలోపేతానికి,రైతులకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా చేరవేయడానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన డీడీఏ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజంగి నందయ్య,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కల్పనతో పాటు పలువురు నాయకులు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



గడప గడపకు సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందుకుంట మండలం శ్రీరాములపల్లి, లక్ష్మాజీపల్లె, సీతంపేట గ్రామాల్లో సి.ఏం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం



లేదన్నారు. యూరియా పంపిణీలో యాప్ పేరుతో అమలు చేస్తున్న విధానాలు రైతులకు మరిన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షాపాతం తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవసరం ఎంత కీలకమో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లు, ప్రాజెక్టులు నింపితే కరువు పరిస్థితులు తలెత్తేవి కాదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి విలువ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనే ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా రైతులకు మూడు విడతల రైతు బంధు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో గొప్పగా ప్రకటించిన ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మరోసారి అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కే.డి.సి.సి.వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కొమురెల్లి, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్), మాజీ మున్సిపల్ చైర్మెన్ పొడేటి రామస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ చింతల శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వీక్షించిన మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఆబాది జమ్మికుంట రైతు వేదికలో పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వీక్షి ంచేందుకు గురువారం జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులతో కలిసి మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుమ్మల నాగేశ్వర్ రావు తెలంగాణ వ్యవసాయ శాఖామాత్యులు రైతులకు అందించిన పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని వీక్షి ంచి అనంతరం అధిక సాంద్రత పత్తి సాగు, క్లోజర్ స్పేసింగ్ సాగు విధానం పై ఆసక్తి గల రైతులకు పత్తి విత్తనాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఖాదర్ హుస్సేన్, ఏఈఓలు, మార్కెట్ సిబ్బంది, రైతులు పలువురు పాల్గొన్నారు.



అధిక సాంద్రత పత్తి సాగు విధానం పై రైతులకు అవగాహన...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

:జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతు వేదికలో మిషన్ ఆన్ కాటన్ ప్రొడక్టివిటీ (కపాస్ కాంతి) 202627 పథకంలో భాగంగా అధిక సాంద్రతలో పత్తి సాగు విధానంపై రైతులకు రాష్ట్ర స్థాయిలో అవగాహన కొరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,టీజీ సీడ్స్



చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొని రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు పత్తి ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.ఆబాది జమ్మికుంట రైతు వేదిక నందు జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై రైతులకు పత్తి ప్యాకెట్లు 100!! సబ్సిడీపై అందించడం జరిగింది. అధిక సాంద్రత పత్తి సాగు విధానంలో ఒక ఎకరా విస్తీర్ణంలో ఆరు(6) ప్యాకెట్ల పత్తి విత్తనాలను విత్తవలసిన అవసరం ఉంటుంది. రెండు వరసల మధ్య దూరం 3 ఫీట్లు, మొక్కకి మొక్కకి మధ్య దూరం 89 ఇంచులు ఉండే విధంగా విత్తుకోవాలి. క్లోజర్ స్పేసింగ్ సాగు విధానంలో ఒక ఎకరా విస్తీర్ణంలో నాలుగు(4) ప్యాకెట్ల పత్తి విత్తనాలను విత్తవలసిన అవసరం ఉంటుంది.రెండు వరసల మధ్య దూరం 3 ఫీట్లు, మొక్కకి మొక్కకి మధ్య దూరం 1 ఫీట్ ఉండే విధంగా విత్తుకోవాలి.పంట సాగు సమయంలో 40 నుంచి 45 రోజులకు 60 నుండి 65 రోజులకు ప్రభుత్వం వారు అందించే మ్యాపిక్వెట్ట్ క్లోరైడ్ అను ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్ (శిబిలి) ను తప్పనిసరిగా స్ప్రే చేయవలెనని మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నాం

వార్డులలో డ్రైనేజీలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

జమ్మికుంట పట్టణ పరిధిలోని వీణవంక రోడ్డు ప్రధాన డ్రైనేజీలను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలం దృష్ట్యా వరదనీరు ఎక్కువగా రావడంతో పక్కన ఉన్నటువంటి 24వ వార్డుకు వరద నీరు వెళ్ళడం జరిగిందని వరద నీరు పక్క వార్డుకు వెళ్లకుండా నేరుగా నాయిని చెరువు మత్తడి వరకు వెళ్లేందుకు గాను వీణవంక రోడ్డు కొత్త డ్రైన్ నిర్మాణం కోసం అవసరమైన నిధులకోసం త్వరలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,టిపిఎస్ రాజ్ కుమార్, ఏఈ వికాస్ ఆర్ అండ్ బి ఏఈ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వీణవంకలో ఎమ్మెల్యేచే కళ్యాణ లక్ష్మీ, షాదిముభారాక్ చెక్కుల పంపిణీ.

వీణవంక, ప్రభాత వార్త:

నేడు వీణ వంక మండల కేంద్రంలో నీ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలములోని వివిధ గ్రామాల కు చెందిన 48 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్షీ ్మ, షాదిముభారాక్ చెక్కులు ప్రభుత్వము నుండి మంజూరు కాగా,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా పంపినించేయనున్నట్లు మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ గురువారం తెలిపారు.దీనికి లబ్ధి దారులు హాజరై చెక్కులను పొందగలరని ఆయన వివరించారు.

పీ.ఆర్.సీ.నివేదిక తెప్పించుకొని వెంటనే అమలు చేయాలి.

పాఠశాలలను కుదించాలనే ఆలోచనను విరమించుకోవాలి.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు.

ఏన్కూరు,జులై 2, ప్రభాతవార్త :

ఉద్యోగులు..ఉపాధ్యాయులు..పెన్షనర్లలు తెలంగాణ రెండవ పీ.ఆర్.సీ.కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని 2 0..23 జూలై నుంచి అమలు కావలసిన నూతన పి.ఆర్.సీ.పై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొనిసంఘాలతోచ ర్చించి అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికల).. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసివేసిన ప్రతి పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తా మనటం సమంజసం కాదని..వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలని ఆయన అన్నారు.హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి..వెంటనే అమలు చేయాలని..2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగు లు.. ఉపాధ్యాయులకు చెల్లించాల్సి న రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలనీ ఆయన అన్నారు.పెండింగ్ బిల్లులను వెం టనే విడుదల చేయాలని..నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్లో ఉన్న ఆరు డిఏలను వెంటనే విడుదల చేయాలనీ ఆయన అన్నారు.హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని ఆయన కోరారు.గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న పండిట్స్ పిఈటీ పోస్టులను అప్గ్రేట్ చేస్తూ పదోన్నతి కల్పించాలని ఆయన అన్నారు.మోడల్ స్కూల్స్.. కేజీబీవీ.. యుఆర్ఎస్ సిఆర్ టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో టీఎస్ యూటీ ఎఫ్ మండల అధ్యక్ష..ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్,మూడ్ పుల్లయ్య,ఉపాధ్య క్షురాలు వి.శ్రీదేవి,కోశాధికారి బి.నరసింహారావు టీఎస్ యూటీ ఎఫ్ సీనియర్ నాయకులు రాఘవరావు,శంకర్ రా వు,మండల నాయకులు బి.రవికుమార్,జి.శైలజ,ఏ.కృష్ణ బి.లక్ష ్మ,పాల్గొన్నారు.

పంచాయితీలో దోమల నివారణకు చర్యలు

నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

గ్రామ సర్పంచ్ బాలు నాయక్

కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త

ప్రధాన రహదారుల పక్కన నిల్వ నీరు నీటిపై దోమలు ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేసి నివారణ చర్యలు చేపట్టాలని రావుజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యలో భాగంగా, జిల్లా, మండల అధికారుల, ఆదేశముల ప్రకారం ఆయిల్ బాల్స్ తయారు చేయటం, మడ్డి ఆయిల్ బ్లీచింగ్ సున్నము, బయోటెక్స్, పయోత్రిన్ మాలాదిన్, పంచాయతీ లో ఉంచామన్నారు. వర్షాలు కురవడం వలన రావోజీ తండా తులసియా తండ మధ్యన వర్షపునీరు ఆగి ఉన్న సందర్భంలో, ఆయిల్ బాల్స్ వేసామన్నారు. పంచాయతీ పరిధిలో మురికి నీటి గుంటలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో గురువారం పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది ఆయిల్ బాల్స్ తయారు చేసి నీటిలో వేశారు.



